ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్ 74808
నకిలీలను చూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
15వ. రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు-3

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

శ్రీ వెంకటేశ్వర జువెల్లర్సు
ప్రో. పిల్ల వెంకటేశులు అండ్ సన్సు
అద్భుత కాంతితో ప్రకాశించు
1. అమెరికన్ ఆర్టు డైమండ్సు
2. స్వీస్ కల్చర్ వజ్రములు
జవహర్ బజార్ కేంద్రబిందు
గుప్త-బిల్డింగ్ పై అంతస్తున సికింద్రాబాద్ బజార్
హైదరాబాదు

నంపుటి : 14 సంచిక 122 * సికిందరాబాద్ 7—2—1974 గురువారం * 4 పేజీలు : 14 పైసలు

హిందూమహాసముద్రంలో విదేశీస్థావరం ఏర్పాటు మన దేశభద్రతకు ముప్పు

ప్రధాని హెచ్చరిక: పొరుగుదేశాల ఆయుధ సేకరణపట్ల ఆందోళన

జోన్పూర్ (యు పి), ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

కొన్ని పొరుగు దేశాలు ఆయుధాలు సమకూర్చుకోవడం, హిందూ మహాసముద్రం కొన్ని రాజ్యాలు తమ కార్యకలాపాలను విస్తరించడంవల్ల భారత దేశ భద్రతకు ప్రమాదమేర్పడుతున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు.

ప్రధాని ఇరాక్ ఒక్కరోజులో తూర్పు యు.పి లో పెక్కు సభలలో ప్రసంగిస్తూ ఈ నాడు మనదేశం విదేశాలనుండి ఆసేధ ప్రమాదాల నెదుర్కొంటున్నదన్నారు.

అణ్వస్త్ర యుద్ధనౌకలు హిందూ మహాసముద్రంలోకి ప్రవేశించాయని ఈ సముద్ర ప్రాంతంలోని రాజ్యాలైన భారత శ్రీలంకలకు ప్రమాదం తప్పిపోయినట్లేనని ప్రధాని అన్నారు.

డీగోగార్షియా ద్వీపాన్ని హిందూ మహాసముద్రంలో కీలకమైన నౌకా స్థావరంగా రూపొందించాలని బ్రిటన్ అమెరికాలు చేసుకొన్న ఒప్పందం గురించి ప్రసావిస్తూ ప్రధాని పెనిధంగా తన ఆందోళనను ప్రకటించారు.

ఈ పరిణామాల దృష్ట్యా దేశ ప్రజలు సమైక్యంగా ఉండాలని ఆమె ఉద్బోధించారు. భారతదేశం అన్ని దేశాలతోనూ స్నేహంగా ఉండదలచున్నదని, శాంతిని పెంపొందింప జేయడానికి సర్వవిధాలా ప్రయత్నించగలమని ఆమె అన్నారు.

సభనుండి మధ్యలో నిష్క్రమణ

జనసంఘానికి బలమైన కేంద్రంగా ఉన్న జోన్పూర్ ప్రధాని తన కార్యక్రమాల్ని సంక్షేపించుకోవలసి వచ్చింది. సుల్తాన్‌పూర్‌లోను, జోన్పూర్‌లోను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ మాట్లాడుతున్న సభలను విచ్ఛిన్నం చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నించారు. ఇట్టి దర్యలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని ఆమె ఇండిచారు.

శ్రీమతి ఇందిరాగాంధీ జోన్పూర్ సభనుండి పసంగ మధ్యలోనే నిష్క్రమించిన తరువాత విద్యార్థులు కొందరు బస్సుల మీద రాళ్ళు విసిరారు. పోలీసు సేవనను పైరాప్ చేసి రాళ్ళు విసిరారు.

దేశ సమస్యలకు హింస పరిష్కారం కాదని ప్రధాని ఇతర సభలలో మాట్లాడుతూ అన్నారు.

గుజరాత్ గురించి ప్రసావిస్తూ శాంతి ఏర్పడిన తరువాత ప్రభుత్వం అందరి దృక్పథాలనూ అవగాహన చేసుకొనవీమైనా లేయడానికి వీలవడుతుందని అదాదర పరిస్థితులలో నిర్దయమైనా తీసుకోవడం సాధ్యపడదని అటా అయితే ఒకదిశలకు లాగిపోయినటుకాగలదని ప్రధానిఅన్నారు

ధరల పెరుగుదల, జీవనావసరవస్తువుల కొరత పసంద వ్యాప్తంగా ఉన్న సమస్య అని పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం దర్యలు తీసుకొంటున్నదని ఆమె అన్నారు.

జనసంఘ్ బి.కె.డిపై విమర్శ

ప్రతిపక్షాలను ముఖ్యంగా జనసంఘ్, బి.కె.డి పార్టీలను విమర్శిస్తూ ఆ పార్టీల ఆలోచనా సరళి నేటి కాలానికి అనుగుణమైనదిగా కాదని ప్రధాని అన్నారు ఆ పార్టీలకు ఆర్థిక కార్యక్రమం లేదని ఆమె అన్నారు.

జనసంఘ్ నాయకులు దేశంకోసంత్యాగాలు చేసినవారని స్వాతంత్ర్యోద్యమంలోవారి పాత్ర శూన్యమనికూడాశ్రీమతి గాంధీ విమర్శించారు.

ప్రతిపక్షాల పదారానికి జెపియోగ్గిమోసపోవద్దని పంజాబ్ హెచ్చరికనూ యు పి లో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల పార్టీ ఒక కాంగ్రెస్ మాత్రమేనని ప్రధాని అన్నారు. లోగడ యు.పి.లో మిశ్రమ ప్రభుత్వం ఎంతహానికరమైనదో ప్రజలు జ్ఞప్తి గుర్తించుకోవాలని ఆమె అన్నారు.

కాంగ్రెసును విమర్శించడానికి తలతోకలేకుండా నిందారోపణ సాగిస్తూ ఉండడంవల్ల ప్రజలలో అసంతృప్తిపెరిగి హింసా చర్యలకు దారితీస్తుందని ఆమె అన్నారు.

గుజరాత్‌లో హింసాకాండకు స్వస్తి చెప్పాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు విజ్ఞప్తి చేసారు. శాంతి పునరుద్ధరణ అనంతరమే ప్రజల ఇబ్బందుల సమస్యలు పరిష్కారం కాగలవని ఆమె అన్నారు.

నేడిక్కడ బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ శాంతి పునరుద్ధరణ అనంతరమే ప్రజల ఇబ్బందులు లేమిలో వీని ప్రభుత్వము చర్యలు గైకొనగల సాధ్యమౌతుందని ఆమె అన్నారు.

అరాచకత్వమూ, హింసాకాండ కొనసాగినంత కాలమూ ఎట్టి నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదని ఇప్పుడు నిర్దయాలు తీసుకుంటే ఒకదిక్కు లాగి నిర్దయం తీసుకున్నట్లు అవుతుందని ఆమె అన్నారు.

అవసర దాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు ఆందోళనలు హింసాకాండవల్ల తగ్గలేవని శ్రీమతి గాంధీ అన్నారు.

బొంబాయిలో మరో బహిరంగ సభలో ప్రసంగిస్తూ హింసాకాండకు అరాచకత్వానికి పాల్పడే వారు కోరుకున్నది సాధించుకోలేరని శ్రీమతి గాంధీ అన్నారు. అవినీతి రాజ్యాల దురాశలను దోపిడీ లేసే ప్రజలకు ఎక్కువ ఆహార ధాన్యాలు ఎక్కడినుండి లభిస్తాయని ఆమె ప్రశ్నించారు.

ప్రజల ఇబ్బందులేమిటో తనకు బాగా తెలుసునని ఆందోళనల వల్ల ఇది పరిష్కారం కాదని ఆమె అన్నారు ప్రజలు క్షమ శిక్షణతోను ఐకమత్యంతోను వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేసారు.

ప్రతిపక్ష పార్టీల వైఖరిని ఆమె విశదంగా విమర్శించారు.

జూనియర్ డాక్టర్లతో కరణ్‌సింగ్ చర్చల వైఫల్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

రాజధానిలోని ఏడు ప్రధానమైన ఆస్పత్రులలోనూ 37రోజులుగా పని చేసున్న రెండువేల మంది జూనియర్ డాక్టర్ల సమ్మె పరిష్కారం కోసం జూనియర్ డాక్టర్ల సమాఖ్య ప్రతినిధులకి కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్‌కి మధ్య జరిగిన చర్చలు విఫలమైనవి.

ఒప్పందానికి అధారాలు కనిపించడం లేదని డాక్టర్ కరణ్‌సింగ్ గంటసేపు చర్చల అనంతరం పత్రికా విలేకరులకు చెప్పారు.

మీతో చర్చలకు అవకాశం లేదంటూ మంత్రిగారు సమావేశం నుండి వెళ్ళిపోయినట్లు జూనియర్ డాక్టర్ల సమాఖ్య ప్రతినిధి ఒకరు చెప్పారు.

"డాక్టర్లకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు" అని డాక్టర్ల ప్రతినిధి ఒకరు చెప్పారు.

తిరుపతి మునిసిపాలిటీ అప్పీలు కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

మద్రాసులో పురపాలక సంఘాలచట్టం (18) 1 బి సెక్షన్ కింద "తిరుమల—తిరుపతి దేవస్థానంవారికొత్తగా తమ భవనాలపై పురపాలక సంఘం ఆస్తిపన్ను విధించకుండా తిరుమల-తిరుపతి దేవస్థానానికి మినహాయింపు సౌకర్యం హిందేహక్కు ఉన్నదని సుప్రీంకోర్టు ఈనాడు తీర్పు చెప్పింది

రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తిరుపతి పురపాలకసంఘం దాఖలు చేసుకున్న అప్పీలును సుప్రీంకోర్టు కొట్టివేసింది ఈ భవనం తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం ఉచితంగా వసతికల్పించడం కోసం ఉద్దేశించినదన్న దేవస్థానం వారి వాదాన్ని కోర్టు అంగీకరించింది.

భవనంలో ఉన్న స్టోరేజీలు, వంటశాల, పోస్టాఫీసు, బ్యాంకులు, రిజర్వేషన్ కౌంటర్లు కార్యాలయం మొదలైన సౌకర్యాలు కూడా యాత్రికులకోసం ఉద్దేశించినవన్న వాదాన్ని కూడా కోర్టు ఒప్పుకున్నది

కువైట్‌లోని జపాన్ రాయబార కార్యాలయం గెరిల్లాలవశం

సింగపూర్‌లోని అరబ్బులను విమానంలో తీసుకురావాలనే షరతుకు టోక్యో అంగీకారం

టోక్యో ఫిబ్రవరి 6 (రాయిటర్)

సింగపూర్‌లో ఉన్న నలుగురు గెరిల్లాలనూ విమానంలో కువైట్‌కు దేర్చాలంటూ కువైట్‌లోని జపాన్ రాయబార కార్యాలయాన్ని వశపరచుకున్న గెరిల్లాలు తీసిన అల్టిమేటంను జపాన్ ప్రభుత్వం నేటిరాత్రి అంగీకరించింది

టోక్యో నుండి బయలుదేరే జపాన్ విమానం రేపు ఉదయం 6.30 గంటలకు (భారత కాలమానం) సింగపూర్ చేరగలదని విదేశీ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

వారు కోరిన దేశానికి సింగపూర్‌లోని గెరిల్లాలను దేర్చగలమని జపాన్ ప్రభుత్వం ప్రకటించింది.

గత గురువారంనాడు సింగపూర్‌లోని నూనె శుద్ధి కర్మాగారాన్ని పేల్చివేయయత్నించిన ఆ గెరిలాలను కువైట్ దేర్చాలనీ, లేనిపక్షంలో తాము వశపరచుకున్న జపాన్ రాయబార కార్యాలయంలోని ఉద్యోగులందరినీ రంపివేస్తామనీ అరబ్ గెరిల్లాలు బెదిరించారు.

సింగపూర్‌లో గెరిలాల నిర్బంధంలో ఉన్న వారిని కూడా విమానంలో తీసుకురావాలని వారు షరతు విధించారు వారి షరతులకు జపాన్ ప్రభుత్వం అంగీకరించింది.

టోక్యోలోని సింగపూర్, కువైట్, ఇజిప్ట్, సౌదీ అరేబియా, ఈజిప్ట్, సిరియా, ఇరాక్‌ల రాయబార కార్యాలయాల వద్ద మరింత కట్టుదిట్టంగా పోలీసుదళాలను దీర్చాలని చేసిన జపాన్ ప్రధాని తనాకా నేటి రాత్రి ఉత్తర్వు జేసారు.

సింగపూర్‌లోని గెరిల్లాలను విడుదల చేయగానే తమ నిర్బంధంలోఉన్న జపాన్ రాయబార కార్యాలయ ఉద్యోగులను విడుదల చేయగలమని కువైట్‌లోని గెరిల్లాలు చెప్పారు

జపాన్‌లోని తీవ్రవాద బామపక్షానికి చెందిన ఎర్రసైన్యంవారు, పాలస్తీనా విమోచనోద్యమ సంస్థ గెరిలాలూ కువైట్‌లోని జపాన్ రాయబార కార్యాలయాన్ని ఆక్రమించుకున్నారు. రాయబారి ఇతికాన్నూ ఇతర ఉద్యోగులనూ వారు నిర్బంధించారు. జపాన్ విమానం దిగడానికి అనుమతించలేమని కువైట్ ప్రకటించింది

బొగ్గు లేక టాటా ఉక్కు ఫ్యాక్టరీలో పని స్తంభన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

బొగ్గు సరఫరా లేక జేమ్‌షెడ్పూర్‌లోని టాటా ఇనుము ఉక్కు ఫ్యాక్టరీలోఉత్పత్తి సంబంధి పోయింది దుర్గాపూర్ బిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలకు కూడా ఇదే పరిస్థితి తటస్థించే ప్రమాదం ఉన్నది.

ఆకాశవాణి ప్రసారాలు విన్పించకుండా చేయడానికి చర్యలు

జనసంఘ్ నాయకుడు నానాజీదేశ్‌ముఖ్ ప్రకటన

లక్నో ఫిబ్రవరి 6 పి.టి.ఐ

భారతీయ జనసంఘ్ అర్థనెజింగ్ సెక్రటరీ శ్రీ నానాజీదేశ్‌ముఖ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ ఆకాశవాణి ప్రసారాలు విన్పించకుండా చేయగలసితిలో ఉందని ప్రకటించారు.

ప్రధాని లేక ముఖ్యమంత్రి ప్రసంగాల ద్వారా ఆకాశవాణి కాంగ్రెసే ఎన్నికల ప్రచారంసాగించే సమయంలో వసారాల్ని విన్పించకుండాచేయడానికి తమపార్టీ పూనుకోగలదని, పత్రికా విలేకరులముందు ఒకసారి రిహార్సల్ చేసి చూపించగలమని శ్రీ దేశ్‌ముఖ్ చెప్పారు.

ఢిల్లీలోని అరబ్ లీగ్ కార్యాలయం ఆక్రమణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పిటిఐ)

సుమారు 60 మందితో కూడిన పాలస్తీనా విద్యార్థుల బృందం నేడు ఇక్కడి అరబ్‌లీగ్ కార్యాలయాన్ని బలవంతంగా ఆక్రమించుకుని, దానిపై ఉన్న అరబ్‌లీగ్ పతాకాన్ని గుండెచేసి పాలస్తీనా పతాకాన్ని ఆవిష్కరించారు

మన దేశంలోని వివిధ ప్రాంతాలలోని పాలస్తీనా విద్యార్థులకు పాతినిధ్యం వహిస్తున్న ఆ బృందం ముందు ఆ కార్యాలయం లోని టెలిఫోన్‌స్విచ్‌బోర్డును వశపరచుకుని ఆ తరువాత మొత్తం కార్యాలయ భవనాన్ని ఆక్రమించుకున్నారు.

1967వ సంవత్సరంలో యుద్ధం జరిగిన నాటి నుండీ ఆక్రమించుకున్న అరబ్ భూభాగాలను ఇజేల్ ఖాళీచేసే అంశానికి పరిమితమైన జెనీవా చర్చలపట్ల నిరసనగా తాము ఆ చర్య కైకొనవున్నట్లు ఆ బృంద ప్రతినిధి ఒకరు చెప్పారు.

పాలస్తీనా ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కు విషయాన్ని పరిశీలనకు స్వీకరించే పాటి విస్తృత ప్రాతిపదికపై జెనీవా సభ చర్చనీయాంశం చూపొందలేదని ఆయన అన్నారు.

పాలస్తీనియన్లకు తమ స్వంత రాయబార కార్యాలయం లేదు కాబట్టి పరిమితమైన చర్చనీయాంశం పాతిపదికగా జెనీవా సభలో పాలొన అంగీకరించిన "అభివృద్ధి నిరోధక" అరబ్ రాజ్యాల వైఖరిపట్ల నిరసన ప్రకటనకు అరబ్ లీగ్ కార్యాలయాన్నే తాము ఉపయోగించుకుంటున్నట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

1972 అక్టోబరులో కూడా పాలస్తీనా

(మిగతా 2వ పేజీలో

దర్యాప్తు కమిషన్‌గా అల్లాడి నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 6

పేరిశెట్ల పాలెం లోతుకాలువ త్రవ్వకం పనికి సంబంధించిన వ్యవహారంపై దర్యాప్తు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పస్వామిని ఏకసభ్య కమిషన్‌గా నియమించినట్లు నేడిక్కడ తెలిసినది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు దర్యాప్తు కమిషన్‌ను నియమిస్తామని నిన్న విధానసభలో ప్రకటించారు

కోహిర్‌లో కొట్టాటకు దిగిన రెండువర్గాలపై బాష్పవాయుప్రయోగం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

మెదక్ జిల్లాలోని కోహీర్ గ్రామంలో గత సోమవారం కొట్టాటకు తలపడిన రెండు వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేయవలసి వచ్చింది.

ఒకే కులానికి చెందిన రెండు వర్గాల వారు గ్రామంలో ఊరేగింపులు జరుపుతూ ప్రభుత్వ ఆస్పత్రివద్ద పరస్పరం వదకు రాగానే కొట్టాటకు తలపడ్డారనీ, ఒక వర్గంపై మరొక వర్గంవారు మండుతున్న కాగడాలు విసురుకున్నారనీ, ఈ సందర్భంగా ఒక బండి తగలబడిపోయిందనీ, పోలీసులు వారిని చెదరగొట్టాలని చేసిన ప్రయత్నం విఫలం కాగా బాష్పవాయు ప్రయోగం చేయవలసివచ్చిందనీ, తత్ఫలితముగా జాగ్రత్త చర్యలుగా గజర్ఫోర్స్ పోలీసు దళాలను ఆప్రాంతానికి పంపారనీ పోలీసు అధికార వార్తలు తెలియ జేస్తున్నాయి.

పొగాకు కార్మికులకు వేజ్‌బోర్డు సిఫార్సుల అమలు సమస్య

ప్రభుత్వం త్వరలో ప్రత్యేక అధికారిని నియమించే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 6

పొగాకుకార్మికులకు వేజ్‌బోర్డు సిఫార్సులకు అమలు జరపడంలేదన్న విషయంపై దర్యాప్తు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఒక ప్రత్యేక అధికారిని నియమించ బోతున్నదని తెలిసింది.

సచివాలయంలో నేడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన పొగాకు కార్మికుల పొగాకు ఫ్యాక్టరీల ప్రతినిధుల సమావేశం జరిగింది.

ప్రత్యేక అధికారి నియామకం గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో చెప్పినట్టు తెలిసింది.

ప్రకాశం, గుంటూరు, పశ్చిమగోదావరి తూర్పుగోదావరి జిల్లాలలోని పెద్దపొగాకు కంపెనీలు వేజ్‌బోర్డు సిఫార్సులను అమలు జరపడంలేదని కార్మికుల ప్రతినిధులు ఫిర్యాదు చేసారని తెలిసింది.

విధానసభలో కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ, విధాన పరిషత్ సభ్యుడు శ్రీ వె.వి.కృష్ణారావు, అధికారులు కూడా ఈసమావేశానికి హాజరైనారని తెలిసింది.

కర్నూలు జిల్లాలో ప్రేలుడువల్ల ఒకబాలిక మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 6

కర్నూలుజిల్లా నాయనపల్లి గ్రామంలో తొమ్మిదేళ్ళ బాలిక చేతిలోబాంబు పేలుడువల్ల తీవ్రంగా గాయపడి మరణించింది.

బంతివలె ఉన్న వస్తువేదో దొరకగా దానితో అబాలిక ఆడుకొనాలని ప్రయత్నించిందనీ, అది అకస్మాత్తుగా పేలడంవల్ల ఆమెకు తీవ్రంగా గాయాలయ్యాయనీ తర్వాత పభుత్వ ఆస్పత్రిలో మరణించిందనీ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అమెరికా, బ్రిటన్‌ల యత్నాల ప్రతిఘటనకై ప్రజాభిప్రాయ సేకరణ

దీగోగార్షియాలో సైనిక స్థావరం ఏర్పాటుపై స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

హిందూమహాసముద్రంలోని దిగోగార్షియా వద్ద అన్న హాంగులోదీ కూడిన అమెరికన్ స్థావరం ఏర్పాటుకు అమెరికా, బ్రిటన్‌లు కుదుర్చుకున్న ఒప్పందాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ ప్రకటించారు

అక్టోబర్‌లో జరగనున్న అలినరాజ్యాల మండలి సమావేశంలోనూ అలినరాజ్యాల మంత్రుల సమావేశంలోనూ ఆ విషయం తప్పకుండా చర్చకు రావచ్చని భావిస్తున్నట్టు నేడు జరిగిన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

ఆ స్థావరంలో నిజానికి తగిన పిరిటి స్థావరం నెలకొల్పడానికి యత్నించిన, దానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం సేకరించడానికి హిందూ మహాసముద్ర ప్రాంత రాజ్యాలు కృషి కొనసాగిస్తామని ఆయన చెప్పారు.

అస్థావరం ఏర్పాటుకై అమెరికా, బ్రిటన్‌లు పూనుకుంటున్నాయంటే, ఆసియా విజ్ఞానానికి ఈ ప్రాంతంలోని భారత, శ్రీలంక ఆదేశాల నేతల అభిప్రాయాలతో సంబంధమేమీ లేదని ఆయన అన్నారు.

ఈ ప్రాంత దేశాలలోనూ, ఏ లోకదీవిలోనూ విదేశీ సైనికదళాల ఏర్పాటుకు "మనం హామీ ఇవ్వలేమ"ని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలోని అన్ని రాజ్యాలూ శాంతి మండలిగా ఏర్పడాలని ఆయన అన్నారు.

మహారాష్ట్రీయులకు బొంబాయిలో రక్షణకై తక్షణ చర్యలు

ప్రత్యేక విమాన ప్రతినిధి (పి.టి.ఐ)

బొంబాయిలో నివసించే మహారాష్ట్రీయులపై ముఖ్యంగా శివసేన దాడులకు పాల్పడుతున్నదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి శ్రీ వసంతదాదా పాటిల్ ఆందోళన వ్యక్తం చేసారు.

రోడ్డు ప్రమాదంలో రిక్షాడ్రయివరు మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 6

నగరంలోని బుల్కాపేట సనతనగర్ రోడ్డులో నేడు ఉదయం సంభవించిన ప్రమాదంలో ఒకరిక్షా డ్రయివరు మృతిచెందారు.

ఒకలారీ ఢీకొనడంతో రిక్షా డ్రయివరు గాయపడ్డట్టు తెలిసింది. ఆ డ్రయివరు గాంధీ ఆసుపత్రిలో మృతిచెందారు.

13న స్వరణ్‌సింగ్ ఢాకా సందర్శన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ ఈ [illegible]

గుజరాత్ ప్రభుత్వానికీ, పార్టీకీ మధ్య సమన్వయానికి కమిటి

ముఖ్యమంత్రి చిమన్‌భాయ్ పటేల్‌కు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

గుజరాత్ మంత్రివర్గ ప్రతినిధులతోటి కాంగ్రెస్ పార్టీ పక్షనాయకులతోటి ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందని ముఖ్యమంత్రి చిమన్‌భాయ్ పటేల్‌కు అధిష్ఠానవర్గం నేడు సూచించినట్లు తెలుస్తున్నది.

దయాళకర్మతో సమావేశమైనాయి పార్టీసమస్యలను స్వయంగా పరిశీలించే నిమిత్తం ఎ ఐ సి సి, ప్రధాన కార్యదర్శి చంద్రజిత్‌యాదవ్ ఈవారం ఉత్తరార్థంలో గుజరాత్ సందర్శించే అవకాశం ఉన్నది. పార్టీలో విభేదాల పరిష్కారానికి అయన యత్నిస్తారు.

కాంగ్రెస్ అధ్యక్షుని సూచన

అహ్మదాబాద్: ఆందోళన విరమింపచేసేందుకు ఏర్పాట్లలో, ఉపాధ్యాయుల తోటి ప్రభుత్వాని చర్చలు జరపాలనీ, ఫిర్యాదుల చట్టం కింద అరెస్టయిన విద్యార్థులం నందరినీ విడుదల చేయాలనీ గుజరాత్ పి. పి. సి. అధ్యక్షుడు నవనీతాయ్ దాక్షి నేడు కోరారు.

చర్చలవ్యవస్థకి పార్టీకిమధ్య సహకారం లేక పోవడానికి ముఖ్యమంత్రిదే బాధ్యతని ఆయన ఆరోపించారు.

పరిస్థితి అదుపులోకి రావడంతో గతనెల 21వ తేదీ తరువాత తొలిసారిగా నేడు అహ్మదాబాద్‌లో కర్ఫ్యూ తొలగించారు.

సూరత్‌లో పోలీసుల కాల్పులు జరిపి నప్పటికి మొత్తంమీద రాష్ట్రమంతటా పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్టు తెలిసింది.

ప్రజాధనదుర్వినియోగం, అక్రమాలను వెలికితెచ్చిన అసెంబ్లీ సమావేశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 6

ఈనెల 5వ తేదీన ముగిసిన విధాన మండలి సమావేశాలలో చర్చకు వచ్చిన అనేక దాయకమైన అంశాలలో పేర్కొన దగినవి: పేరుపట్లవారి పాలెం లోతుకాలువ (నాగార్జునసాగర్) త్రవ్వకం కంటాకు సత్యమ్మ నరసింహారావు కళాశాల నిర్మాణం ఫ్లోరో అలాయ్స్ కార్పొరేషన్, విద్యుత్కుకి బోర్డు మధ్య కుదిరిన ఒప్పందమని విధాన సభ విధాన పరిషత్తులోని కమ్యూనిస్టు గ్రూపు నాయకులు వి శ్రీకృష్ణ వి. వి కృష్ణారావు నేడు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇవన్నీ అక్రమాలు ద్రవ్య దుర్వినియోగానికి సంబంధించిన కేసులని వీనిలో ఒకదానిపై దర్యాప్తు జరపిందడానికి రెండవదాని విషయమై సభ కమిటీని నియమించడానికి, మూడవదాని విషయమై కమిషన్‌ను వేయడానికి ప్రభుత్వం అంగీకరించేలా కమ్యూనిస్టుపార్టీ చేయగలిగినదని వారన్నారు.

కమ్యూనిస్టుపార్టీ శాసన సభ్యులలోని ఇతర అభ్యుదయ ప్రజాస్వామిక సభ్యులతో కలసి పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ఎరువుల పంపిణీలో జరుగుతున్న అవకతవకలు. మందికొరగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొదలగు సమస్యలపై విధాన మండలిలో చర్చకు తేగలదని వారన్నారు

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పక్షపాతరహితంగా ఎక్కువ నిధులను సంపాదించడానికి, రైతులకు వడ్డీలేని రుణాలు పొందడానికి, ఎరువుల పంపిణీ అవకతవకలను పరిష్కరించడానికి ప్రభుత్వం గట్టిగా కృషిచేయాలని ఈ ఇద్దరు కమ్యూనిస్టుపార్టీ నాయకులు కోరారు

రైతులకు ఎరువుల నిమిత్తమై పాస్ బుక్కులను ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లు చేసామని గ్రామస్థాయిలో చదువాలికి ఏతిపాదించిన సవరణలు చిల్లవని కోర్టులో సవాల్ చేయడానికి వీలులేకుండా రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూలులో దానిని చేర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని హామీ ఇచ్చడం తమ గ్రూపు సాధించిన విజయాలని వారన్నారు; అదు అంశాల పత్రాన్ని చిలకడంతో అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరామని అన్నారు.

పెలవంగా ఉన్న గవర్నర్ ప్రసంగంతో పారంభమైన విధానమండలి సమావేశాలు పేరుపోట బారిపాలెం లోతుకాలువ త్రవ్వకం రంగాలకులోని అవకతవకలను వెలడ లేయడంతో ముగిసినదవి. ఈవ్యవహారాన్ని గురించి దర్యాప్తు జరిగేకాలంలో దీనితో సంబంధం ఉన్నవారు పదవులలో ఉండరాదని, ఎరువుల పంపిణీ అవకతవకలను గురించి ఎన్ని ఫిర్యాదులు వస్తున్నా లాభదర్యాప్తు జరపించే విషయమై ప్రభుత్వం నుండి ఎటువంటి హామీలకు చలలేదని వారన్నారు.

ఆహారధాన్యాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగడానికి పంపిణీ వ్యవస్థలో అమూలాగ్రంగా మార్పులు అవసరమని జిల్లాల పర్యటనలో చెక్‌పోస్టులు రద్దు చేసి తొలిదశలో తిప్పడం ద్వారా తగినవి పెరుగుతున్నాయని మిల్లర్ గ్రూపులు పెద్దపీటున ధాన్యాన్ని దాచివేస్తున్నారని వారు తెలిపారు.

(మిగతా 2వ పేజీలో

పంచాంగం

గురువారం, ఫిబ్రవరి 7

శ్రీ నందన నామ సంవత్సరం, మాఘ మాసం, కృష్ణ పక్షం, తిథి 1-23 నిండు వరకు తదుపరి విదియ ఆశ్లేష, మఘా నక్షత్రం గం. 1.53 నిండు వరకు. తర్వాత మఘ. వర్జ్యం లేదు

అమృతం: పయోవ్రతములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకు శిరోవస్త్ర గృహప్రవేశములందు మార్పులకూ శుభకరం

మరణం: ఇంధ విదియయందు, శుభము

మధ్యాహ్నం: సాయం సమయములు బహిరంగ సభలకూ వ్యాపారపుపుంజములకూ శుభము

వ్యాపార రంగం:- కొండి బంగారములు స్థిరాలు. పేరు. యదార్థదర్శనానందుడు మాటలు మాటిగింపులు, వత్తి, ఉపవాసం కర్క పాడ్యమి.

ఆంధ్రభూమి

గురువారం, 7 ఫిబ్రవరి, 1974

నివారించలేని పెడదారి

హిందూ మహా సముద్రంలోని డియాగో గార్షియా అనే చిన్న ద్వీపంలో అమెరికన్లు నౌకాశ్రయాన్ని నెలకొల్పడానికి వారికీ, బ్రిటన్‌కూ ఒప్పందం కుదిరినట్టు వార్త:- నలుసంత ఆ ద్వీపం నేటికి బ్రిటిష్‌వారి అధీనంలో ఉంది గనుక అక్కడి నుండి అమెరికన్లు ధ్వనిని కొలుకు తీసుకున్నారు:- అదాన ప్రదాన వార్త వరస కేంద్ర ప్రభుత్వానికి సమ్మతంగా ఆందోళన కలగేయేందు:- ఆ విషయాన్ని లండన్‌లో మన రాయబారి బ్రిటిష్ విదేశ వ్యవహారాల అధికారులకు తెలియజేసారు - ఢిల్లీకి సమాచారం అందినంత వరకు అమెరికన్లు అక్కడి నౌకా స్థావరంలో "పోలారిస్" అను జలాంతర్గాములను సన్నద్ధంగా ఉంచుతారట - హిందూ మహా సముద్రంలో సోవియట్ నౌకా దళాల షికార్లు ఈమధ్య అధికమౌతున్నాయి గనుక తాము కూడా రంగంలోకిదిగక తప్పదని అమెరికన్లు భావించారు:- వారు విడిది చేసారని వీరూ, వీరు వేంచేసారని వారూ అత్యుగ్రరాజ్యాలు రెండూ పోటీ పడి హిందూ మహాసముద్రంలో తమ నౌకా బలాన్ని పెంచుకొంటూ పోతే అక్కడి దేశాలకు ఆందోళనలూ, అనుమానాలూ జనించడం సహజం:- బలాబలాల సమాన ఉజ్జీ అనే పేరిట ఆగ్ర రాజ్యాలు రెండూ ఈ విధంగా సర్వోపగతంగా సంచరిస్తుంటే మనం ధీమాగా ఉండి సంతోషించగలగడం అసాధ్యం:- వాళ్ళ దాగుడు మాతల వెలగాటం మన స్వాస్థ్య భావానికి ప్రాణ సంకటం -

ఈమధ్య రష్యా, అమెరికా దేశాల యవనికలవెనుక కొంత కలకలం కానవస్తున్నది:- వింత ధ్వనులు వినిపిస్తున్నాయి:- అత్యుగ్ర దేశాల మధ్య సాన్నిహిత్యం పెరుగుతున్నదని ఈ మధ్య వాళ్ళే అంటున్నా, నలుగురూ విశ్వసిస్తున్నా, తరవెనుక జరుగుతున్న వాటికి పైకి అంటున్న మాటలకూ పూర్తిగా పొంతన కుదిరడం లేదు:- ఉభయులూ పరస్పరం అనుమానం తోనే చూసుకుంటున్నారు:- సరికొత్త రకం క్షిపణులనూ, అణ్వాయుధాలనూ ఇటీవల రష్యా పరీక్ష చేసుకుందనేవార్త అమెరికాకు ఆశ్చర్యం కలిగించలేదు:- ప్రయోగాలు జరుగుతున్నాయని వాళ్ళకు తెలుసు:- అణ్వాయుధోత్పత్తిని పరిమితం చేసుకోవడానికి ఉభయ దేశాల మధ్య 1972లో ఒప్పందం కుదిరింది:- అందులో చిన్న నెరసు ఎక్కడుందంటే కీలక ఆయుధాల ఉత్పత్తి సంఖ్యకే పరిమితి వర్తిస్తుంది గాని, అదే సంఖ్యలో ఇంకా శక్తివంతమైన ఆయుధోత్పత్తి మీద నిషేధం లేదు:- ఆ ప్రకారం చూసినా అమెరికా వారిదే ఇప్పటికి పైచేయి:- సమానత్వం సాధించడానికి రష్యా ప్రయత్నిస్తున్నది:- ఇవన్నీ, అత్యుగ్రరాజ్యాల మిలిటరీ పోటీకి సంబంధించిన అంశాలు:- వాటి వివరాలు మనకు బోధపడవు:- తెలుసుకోవడానికి యత్నించడం వృథా కూడా:- అలాంటివాటిని మనం తయారు చేసుకోనూలేము. వాటి తాకిడికి తట్టుకోనూలేము:- అలాంటి ప్రమాదం మనకు ఉందని కాదు:- నిజానికి ఇది మనకు సంబంధించిన విషయం కాదు:- ఎన్నుదైనా ఏనాడైనా ఆ వస్తాదులిద్దరూ ఢీకొనే పరిస్థితులేగనుకవస్తేకి తేలిందుకు:- నేటి మనసమస్య అదికాదు:- ఉత్తర దిశలో కమ్యూనిస్టు చైనా దేశం మనని పొంచి చూస్తున్నది:- ఇటు రష్యాతో మనకు బలీయమైన స్నేహానుబంధాలు ఉన్నాయి:- అమెరికాతో మన స్నేహం మీద కొంత కాలం నుండి నీలినీడలు పడినా, ఇటీవల కొంచెం కొంచెంగా అపోహలు పైదొలగి స్నేహ పునరుద్ధరణకోసం ఉభయులమూ ప్రయత్నిస్తున్నాము:- అమెరికాతో స్నేహం మనకు అన్నివిధాలా అవసరం:- పైకి చెప్పకపోయినా అమెరికా నుండి భారీ ఆర్థిక సహాయాన్ని మన పాలకులు లోలోపల బాంచిస్తున్నారు:- మార్గాలు అన్వేషిస్తున్నారు:- చితికిపోయిన మన ఆర్థిక వ్యవస్థకు అమెరికన్ సహాయం కావాలి:- ఇలాంటి తరుణంలో హిందూ మహా సముద్రం శాంతి మండలంగా ఉండాలనే వివాదాన్ని లేవనెత్తి అమెరికాతో ఎంత వరకు స్నేహ పూర్వకంగా వర్తించగలమనేది ఆలోచనీయాంశం:-

మనసమస్యలకు అమెరికన్లు ఇస్తున్న జవాబులను కూడా కాస్తంతపరీక్షించాలి:- హిందూ మహా సముద్రంలో సోవియట్ నౌకా దళాలు స్వేచ్ఛగా విహరిస్తున్నా ఇండియా అభ్యంతరం చెప్పడంలేదని అమెరికా వారంటున్నారు:- ఉభయ రాజ్యాల నౌకా దళాలు ప్రపంచంలోని అన్ని సముద్రాల మీదా విహరిస్తున్నాయి:- అంతకూ హిందూ మహా సముద్రాన్ని ఇండియా గుత్తకు తీసుకోలేదు:- అంతర్జాతీయసముద్రాల మీద ప్రపంచ రాజ్యాలన్నింటికీ హక్కు ఉంది:- ఒకటి రెండు అమెరికన్ స్థావరాలు ఉన్నంత మాత్రాన హిందూమహాసముద్ర దేశాల ప్రయోజనాలకూ, సంక్షేమానికి ఎంత మాత్రమూ నష్టం లేదని అమెరికన్లుఅంటున్నారు:. పూరికే విమర్శించడం గాక ఏ విధంగా నష్టం వాటిల్లుతుందో వివరంగా మన దేశం చెపితే బాగుంటుందని వారి ప్రతిసమాధానం:- కేవలం తర్కానికి మాత్రమే తీసుకొంటే మనకి జవాబులు లేవు గాని, ఇద్దరు మహా బలవంతులు హిందూ మహాసముద్రంలో విహరిస్తుంటే మనం నిబ్బరంగా, చీకూచింతా లేకుండా ఉండగలగడం అసహజం:- అదిగాక పరస్పరసాన్నిహిత్యం పెరుగుతున్నదని పైకి చెపుతున్న అగ్రరాజ్యాలే ఎక్కడి కక్కడ ఇలా పోటీ పడుతుంటే వాటి దీర్ఘకాలిక పరిణామాల గురించి మనం ఆలోచించకుండా ఉండలేము:- ఐతే, కేవలం నైతిక వాదనా బలం తప్ప మరొక విధంగా వాళ్ళను నివారించడానికి మనకు శక్తి లేదు:- అలీన రాజ్యాల నిస్సహాయత ఇలాంటి విషయాలలోనే వ్రస్పుటంగా రుజువవుతున్నది:- భారత దేశానికి కాపు అనిపించి శాంత - ఏది ఏమైనప్పటికీ అమెరికన్ విదేశాంగశాఖ మంత్రి త్వరలోనే ఢిల్లీవస్తున్నారని తెలుస్తున్నది గనుక అంత వరకు మన ప్రభుత్వం ఎలాంటి విమర్శలకు దిగకండా నిగ్రహం వహిస్తే బాగుంటుంది - ఇలాంటి వ్యవహారాలు సౌమ్యంగా, స్నేహ పూర్వంలో పరిష్కరించుకోవడానికి ప్రయత్నించుకోవాలి.

ముఖ్యమంత్రికి నగర బంజారాల మెమొరాండం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

నగరంలోని బంజారాలు (బంజారాలు) తమ అధ్యక్షుడు శ్రీ కె. రవీంద్రనాయక్ నాయకత్వంలో నిన్న బార్కాస్‌లోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అంగడి వెంగళరావుకు కలుసుకొని తమ సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అనంతరం గాంధీభవనలోని కాంగ్రెస్ అధ్యక్షులకు, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. వెంకటరామయ్యకు కూడా ఆ విజ్ఞాపన పత్రం కాపీని సమర్పించారు.

బంజారనగరాలలో రోడ్డు పక్కన మరికొందరలో నివసిస్తున్న బంజారాలకు ఇప్పుడు గూడు తయారుగూడులోని ముగ్గు పట్టాలు కేటాయించి వెంటనే ఒక కమిటీని వేసి పట్టాలు పొయాలని లేనిచో బంజారా రాజు అగ్నిగుండం గోపాల్ భారత విదేశీ వ్యవహారాల మంత్రి స్వరణ్‌సింగ్ మర్యాదగిన దర్శనాలలో స్పష్టం చేశారు.

భూటాన్ రాజధానిలో మూడు రోజులు గడపిన తర్వాత స్వరణ్‌సింగ్ నేడు థింపు నుండి సత్సుంగ్ స్వరణ్‌సింగ్‌తో అరిపిన చర్చలలో భూటాన్ అభివృద్ధి పథకాలను గురించి వివరించారు.

భారత దేశ సహాయంతో నిర్మింపబడుతున్న చుకా హైడ్రో ఎలక్ట్రిక్ పాత్రకు త్వరలో పూర్తి కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా జూన్‌లో భూటాన్ రాజు పట్టాభిషేకోత్సవానికి ఏర్పాటు జరుగుతున్నాయి.

భూటాన్‌లో సిమెంటు ఫ్యాక్టరీ, కాగితం మిల్లు ఏర్పాటు అవకాశాలపైకూడా చర్చలు జరిగాయి.

భూటాన్, ఇండియా విధానాల సారూప్యత

రాజు వాంగ్‌చుక్‌తో చర్చలు ముగించుకుని స్వరణ్‌సింగ్ స్వదేశానికి పయనం

థింపు (భూటాన్) ఫిబ్రవరి 6

భారత భూటాన్ దేశాల విదేశాంగ విధానాలకు సంబంధించిన వైఖరి ఒకటేనని ఏలాంటి ఏర్పాటు పొయాలు లేవని భూటాన్ రాజు అగ్నిగుండం గోపాల్ భారత విదేశీ వ్యవహారాల మంత్రి స్వరణ్‌సింగ్ మధ్య జరిగిన చర్చలలో స్పష్టం చేశారు.

భూటాన్ రాజధానిలో మూడు రోజులు గడపిన తర్వాత స్వరణ్‌సింగ్ నేడు థింపు నుండి సత్సుంగ్ స్వరణ్‌సింగ్‌తో అరిపిన చర్చలలో భూటాన్ అభివృద్ధి పథకాలను గురించి వివరించారు.

భారత దేశ సహాయంతో నిర్మింపబడుతున్న చుకా హైడ్రో ఎలక్ట్రిక్ పాత్రకు త్వరలో పూర్తి కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా జూన్‌లో భూటాన్ రాజు పట్టాభిషేకోత్సవానికి ఏర్పాటు జరుగుతున్నాయి.

భూటాన్‌లో సిమెంటు ఫ్యాక్టరీ, కాగితం మిల్లు ఏర్పాటు అవకాశాలపైకూడా చర్చలు జరిగాయి.

లేబర్‌ఫోరమ్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

లేబర్‌ఫోరమ్ సమావేశం యినాలు రేపు తేదీన సాయంత్రం 5.30కి ద్వారకా హోటల్‌లో జరుగుతుంది. ఐ.ఎల్.టి.డి ఫిక్ పర్సనల్ మేనేజర్ శ్రీ పి.వి.జి రాజు యూజమాన్యం హక్కులు శాసనాలు అనే అంశంపై పత్రం సమర్పిస్తారు.

16న పాఠశాలల అధ్యాపకేతర సిబ్బంది మహాసభ

హైదరాబాద్, ఫిబ్రవరి 6

తెలంగాణా ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల అధ్యాపకేతర సిబ్బంది మహాసభ ఈనెల 16వ తేదీన లేదంబజారులోని బన్సీలాల్ బాలికా విద్యాలయంలో జరుగుతుంది.

అబ్దుల్లా సూచన

(15 పేజీ తరువాయి)

నాయకత్వాన్ని మనం అలవరుచుకోవాలని ఒకేవ్యక్తి దేశాన్ని నియంతలుగా ముందుకు తీసుకువెళ్ళే బాధ్యతలను భారాన్ని నిర్వహించడం సాధ్యంకాదని శ్రీమతి ఇందిరాగాంధీకి పలుసుంది బహుముఖమైన మద్దతు లభించినా అమె దేశ వ్యవహారాలను సరిదిద్దలేక పోతున్నదని షేక్ అబ్దుల్లా అన్నారు

కాశ్మీర్ విషయమై మాట్లాడుతూ షేక్ అబ్దుల్లా తమకు సంబంధించినంతవరకు కాశ్మీర్ భారతదేశంలో భాగమేనని కాని ప్రజలకు దీనిని నిర్ణయించే పరిస్థితులలో తాను ఉండాలని భారత ప్రభుత్వం పాలనా విధానాలద్వారా కాశ్మీర్ ప్రజలవిశ్వాసాన్ని పొందలేక పోయినదని అందువల్లనే రాజకీయ పరిష్కారానికి అన్వేషణ అని అన్నారు.

పాలస్తీనా విద్యార్థి బృందం చర్చ

(1 వ పేజీ తరువాయి)

విద్యార్థులు ఇదేవిధంగా అరబ్‌లీగ్ కార్యాలయ అవరణను ఆరాం రోజులపాటు ఆక్రమించుకున్నారు.

అరబ్‌లీగ్ కార్యాలయం పరిసరాలలో నీటి ఉపయోగం పాలస్తీనా విద్యార్థి బృందంతో చర్చలు జరిపారు. ఢిల్లీలోని ప్రధాన కార్యాలయానికి పాలస్తీనా విద్యార్థుల అభి ప్రాయాలు తెలుపగలనని ఆయన హామీ ఇచ్చారు.

లీగ్ కార్యాలయాన్ని పోలీసులు ఉపయోగించుకోవడ వలు తమకు ఎట్టి అభ్యంతరం లేదని కూడా ఆయన చెప్పారు.

పాలస్తీనా విద్యార్థుల అభి ప్రాయాలను సానుభూతితో అర్థం చేసుకుని, వారిని తమకు పరిస్థితులకు తెలపగలమని ఢిల్లీలోని అరబ్‌దేశాల రాయబారులు హామీ ఇచ్చారు.

ఎగుమతి దిగుమతుల బ్యాంక్ ఏర్పాటు అవకాశాల పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

పదేళ్లలో భారతదేశం పెట్టింది ఇచ్చే పాత్రికులకు బాటిజ్యానికి అవసరమైన పెట్టుబడి మొత్తం సమకూర్చడానికిగాను ఎగుమతి దిగుమతుల బ్యాంక్ ఏర్పాటు అవకాశాల పరిశీలనకై ప్రభుత్వం వేడు ఐదుగురు సభ్యులతోకూడిన కమిటీని ఏర్పాటుచేసినది వర్తమాన దేశాలలో ఇతరేతర ఆర్థికసంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి చమురుధరల పెరుగుదలవల్ల వచ్చే పరిస్థితి తట్టుకోవడానికి గైకొంటున్న చర్యలలో భాగంగా ప్రభుత్వం నేడు యీకమిటీని ఏర్పాటు చేసినది.

ఆసియా బాటిక్స్ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆర్థికమంత్రి శ్రీ పి.వి. కేశవ్ విదేశీమారక దవ్యం చెలింపులలో ఉత్పన్నమైన సమస్యలను తగు ఏర్పాటుద్వారా పరిష్కరించుకోవచ్చునని హామీ ఇచ్చిన అరగంట సేపట్లోనే ప్రభుత్వం యీకమిటిని ఏర్పాటుచేసినదిరాజ్యసభ చైయిర్ స్పెక్టరీ శ్రీ టి.డి. కుమార్ యీసంగతినికి అధ్యక్షులు.

బరకత్‌పురాలో బాలల క్షయచికిత్సా కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్, ఫిబ్రవరి 6

రాష్ట్ర క్షయనివారణ సంఘం ఆరోగ్య శాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు అధ్యక్షతన వేడికక్కడ సమావేశమై నగరంలో (బరకత్‌పురా)లో బాలల క్షయ చికిత్సాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినది.

రాష్ట్రంలో క్షయరోగనివారణకు వివిధ పథకాలపై యీసంవత్సరం పనిచేయటకు పైగా ఖర్చుచేయాలని సమావేశంలో నిర్ణయించారు

గోల్కొండ, దిల్లీపురం, సుల్తాన్‌బజార్ ఆస్పత్రులలోను ఖరరిక్షాకేంద్రంలోను క్షయరోగులకు చికిత్సా సౌకర్యాల అభివృద్ధి పథకాలనుగూర్చి పరిశీలించారు

క్షయచికిత్సా కేంద్రాల విస్తరణ అభివృద్ధికిగాను నల్లగొండ ఆసుపత్రికి 60 వేలు రూపాయలు, ఆదిలాబాద్ ఆసుపత్రికి 17వేల రూపాయలు, సుల్తాన్‌బాజార్ ఆసుపత్రికి 14వేలరూపాయలను క్షయనివారణ సంఘం మంజూరు చేసినది. గాంధీ ఆసుపత్రిలోను, ఉస్మానియా ఆసుపత్రిలోను క్షయరోగం బెడ్‌పేషెంట్ తియేటర్‌కాలు బాలికి బాత్రుం నిర్మాణానికి లక్షరూపాయల వంతున మంజూరు చేసారు.

ఎర్రగడ్డలోని క్షయ ఆసుపత్రిలో మందులలో అదనపు సౌకర్యాల కల్పనకు 18 వేల రూపాయలు కేటాయించారు.

రోగులను వేరవేయడానికి ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి, ఫీవర్ ఆసుపత్రికి ఒక్కొక్క ఎంబాసిడర్ కారును ప్రభుత్వం ఇచ్చినదని ప్రజారోగ్య వైద్య శాఖ డైరక్టర్ శ్రీ ఎస్.అర్.వి. స్వామి చెప్పారు గాంధీ ఆసుపత్రిలో ఎక్స్‌రేకిరణ విగం సరిగాలు సికింద్రాబాద్ అయ్యి కలిగి అంగీకరించినదనికూడా ఆయన చెప్పారు.

9న నగరంలో మున్షీ జయంతి

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

ఈ నెల 9న భారతీయ విద్యాభవన్ వ్యవస్థాపకులు డాక్టర్ కె. ఎం. మున్షీ జన్మదినోత్సవం సందర్భంగా నగరంలోని భారతీయ విద్యాభవన్ కేంద్రం ఆయనకు శోభాంజలి ఘటించడానికి ఒకహరంగసభ నిర్వహిస్తుంది

హైదరాబాద్ విశ్వవిద్యాలయోపాధ్యాయులు డాక్టర్ మునీర్ ఉద్దీన్ ప్రసంగించిన డాక్టర్ పేల్కొంటి, తదితరులు ఆసభలో ప్రసంగిస్తారు

ఈ కార్యక్రమం సాయంత్రం భోజనం పోటీలు నిర్వహిస్తుంది.

కడప, కర్నూలు జిల్లాలో సాటుబాంబుల తయారీని అరికట్టడానికి చర్యలు

శ్రీకాకుళం జిల్లాలోనక్సలైట్ కార్యకలాపాలుకూడా అదుపులోకి వచ్చినట్టు ఐ.జి.పి. ప్రకటన

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్, ఫిబ్రవరి 6

కడప, కర్నూలు జిల్లాలు, ఆరుగురుండే కర్నూలు కడప జిల్లాలలో నిత్యకృత్యమైన బాంబుల పేలుళ్ళను నివారించడానికి, సాటుబాంబులు తయారుచేసే వాళ్ళను పట్టుకోవాలనీ, పేలుడు పదార్థాలను దాచి పెట్టే నిల్వదేసే చోట్లకూడా దాడులు జరపాలనీ ఆ గండు జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

ఆ రెండు జిల్లాలలోను అన్వేషణలపై బాంబులు ఎక్కడక్కడ తయారవుతున్నాయో తెలుసుకోవడంకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్బాస్ సలామ్‌ఖాన్ ఈ వేళ పత్రికా విలేకరులకు తెలియజేశారు

రాష్ట్రంలో నక్సలైట్ కార్యకలాపాలను గురించి విస్తారించి, అప్పుడిది అదుపులో ఉన్నాయని ఇన్‌స్పెక్టర్ జనరల్ చెప్పారు. రాష్ట్రంలో నక్సలైట్ కార్యకలాపాలకు అలవాలమైన శ్రీకాకుళం జిల్లానుండి, గత సంవత్సరకాలంలో ఒక్క కేసుకూడా రాలేదనియన అన్నారు. వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించినంతవరకు అక్కడి పరిణామాలను ఆ సమయంతో గమనిస్తున్నామని ఆయన తెలియజేశారు. విజయవాడలో, శ్రీంకు వ్యతిరేకంగా చేసున్న నిరసన వ్యతిరేక కదుల్ని గురించి ప్రస్తావించి, ఈ విషయంలో అవసరమైన చర్యల్ని తీసుకొన్నామని శ్రీ సలామ్ ఖాన్ పత్రికలకు తెలిపారు. రాజమండ్రి, కడప పట్టణాలలో పోలీసు దళ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

కొండపి నవంబర్ నెలలో పోలీసు డిటెంబర్‌లో దొంగతనాలు, కొట్లాటలు తగ్గినట్టు ఆయన వివరించారు. శిక్షణను పర్యవేక్షణలేక పట్టుకున్న సందర్భాలు గత 2రోజుల నుండి ఉన్నాయనీ దేశంలోనితర రాష్ట్రాలలో పోలీసు ఇదే మాదిరిగానే అయన చెప్పారు

ధాన్యం సేకరణలో ముందుకొడితనానికి నూకల నిల్వలు కారణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

మిలట్రీ తగినంత ధాన్యాన్ని సేకరించలేకపోవడానికి నూకం ఎగుమతికి లైసెన్స్ ఇవ్వకపోవడం ఒక కారణమని చెబుతున్నారు. నూకలు ఎగుమతికి కొంత కాలంగా అధికారులు లైసెన్సులు ఇవ్వడం లేదు

దీనివల్ల పలు జిల్లాలలో గోదాములలో నూకల నిల్వలు పేరుకుపోయి సరులేని పరిస్థితి ఏర్పడినదని వారు చెబుతున్నారు. రిజర్వ్‌బ్యాంక్ విధించిన పరపతి ఆంక్షలు కూడా ధాన్య సేకరణ మందకొడిగా సాగడానికి మరో కారణమన్నారు. నూకల కొనుగోలుకు వెచ్చించిన పొమ్ము పెద్ద మొత్తంలో అలా ఉండిపోయినదని అంటున్నారు

నూకలు ఇతరరాష్ట్రాలలో పేద ప్రజలు గంజికాచుకోవడానికి వాడతారని, వాటి ఎగుమతికి అనుమతించాలని అన్నారు.

జనవాక్యం

షాబాద్‌కు బస్సు ఆవశ్యకత

అయ్యా:

హైదరాబాద్‌నుండి షాబాద్‌కు చేవెళ్ళ మీదుగా బస్సు వేయాలని ఇందుమూలంగా మనవి చేస్తున్నాము.

ప్రస్తుతం చేవెళ్ళ షాబాద్ మధ్య సుమారు 50 గ్రామాల జనాభా హైదరాబాద్ రావలసన్న చేవెళ్ళకు బస్సులోవచ్చి అక్కడ దిగి మరోబస్సులో హైదరాబాదుకు రావలసివస్తుంది.

హైదరాబాద్‌నుండి చేవెళ్ళ షాబాద్‌కు బస్సు వేసినచో మాకు చాలాఅనుకూలము; సమయముకూడా ఎంతో మిగులుతుంది. హైదరాబాద్‌నుండి వయా చేవెళ్ళ షాబాద్‌కు సుమారు 61 కి.మీ.లో మీటర్ల దూరముగలదు.

సుదర్శన్ రెడ్డి

చేవెళ్ళ.

'పి. ఎల్-480 వంటి ఆహార ఒప్పందాల పునరుద్ధరణ తగదు'

మహారాష్ట్ర ముఖ్యమంత్రి అభిప్రాయం

ఎవర్‌మల్, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

ఒకప్పుడు తెల్ల మనుషు లొంగదీసుకోవడానికి ఉద్దేశించిన "పి.ఎల్-480" వంటి ఆహార సంబంధమైన ఒప్పందాలను పునరుద్ధరింతమనేందిగా మన దేశం కోరకూడదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ అన్నారు

సోవియట్ యూనియన్‌తో ఇటీవల కుదిరిన ఈ సంబంధమైన ఒప్పందం మన జాతీయ ప్రయోజనాల దృష్ట్యా సమగ్ర పరిష్కారానికి ఎంతో దోహదం చేస్తుందని శ్రీ నాయక్ ఇటీవల ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు

సాధ్యమైనంత త్వరలో మన దేశానికి తగినంత ఆహార ధాన్యాల సరఫరా జరుగగలదని తాను ఊహిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పర్శీన్‌ఆయిల్ సాధారణ విపరీతంగా పెరిగినప్పటికీ ప్రస్తుత పరిస్థితిలో దాని దిగుమతి చేసుకోక తప్పదని ముఖ్యమంత్రి అన్నారు.

"పర్శీన్ ఆయిల్ సమృద్ధిగా లభిస్తేనే మన పశ్చిమాలు నడుస్తాయి ప్రస్తుత స్థితిలో ఆహారోత్పత్తి జరగాలంటే రసాయనిక ఎరువులు కావాలి. ఈ ఎరువుల ఉత్పత్తికి నాఫ్తా కావాలి. ఇక నాఫ్తా, పర్శీన్ ఆయిల్‌కోసం సమృద్ధిగా డబ్బు లభించని పక్షంలో మనం పూర్తిగా ఆధారపడవలసి వస్తున్నద"ని ఆయన అన్నారు.

వీటిపై మనం వెచ్చించే విదేశీమారక ద్రవ్యం పెట్టుబడివంటిదని, తువివయంలో పొదుపుకోసం ప్రయత్నించడం తాత్కాలికమేనని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు.

సరఫరాలు తగ్గిపోయినట్టయితే మన మనదేశంలో నాఫ్తాను, తద్వారా రసాయనిక ఎరువులను తయారుచేసుకోవడం ఏర్పడుతుందంటూ మనదేశంలోని అవిరికా లాంటి బాగా మొయినేషన్ తేసిన ప్రకటనను శ్రీ నాయక్ ఈ సందర్భంగా గుర్తుచేసారు.

సినిమా డైరీ

జాలీ	—	దిల్జాత్
జాలీ	—	అజంతా
మీనా	—	దీపక్
మీనా	—	అలంకార్
జలతేజదవ్	—	నటరంగ్
ధర్మా	—	రాయల్
ఏసు పుటువు	—	రాహుల్
ఆగలేలంగ్‌జా	—	ఇమ్రాన్
ఇవ్ ఇటీజ్ బ్యూటీ దే		
ఇజ్ మస్ట్ బి బెట్టియం	—	లిబర్టీ
హీరా పన్నా	—	మీనా
హీరా పన్నా	—	రామకృష్ణ70
ఏసు పుటువు	—	నివేదా
జీవిత రంగం	—	శాంతి
జీవిత రంగం	—	ప్రేమా
దేవదాస్	—	అశోక్
ఆగలేలంగ్‌జా	—	కృష్ణా
ఎక్కడుంటారు ఎక్కడుంటారా	—	కల్పన
అనోఖా ప్యార్	—	ప్యాలస్
నమక్ హరామ్	—	రామకృష్ణ
నమక్ హరామ్	—	మనోహర్
ఆగలేలంగ్‌జా	—	సంగీత
జలతేజదవ్	—	ఆషా
కమాల్ కిస్మత్ కి	—	అత
కన్నబారి కలలు	—	చిత్రాజ
ఏసు పుటువు	—	రీగల్
కన్నబారి కలలు	—	బసంత్
పేమలు పెళ్ళిళ్ళు	—	అంజలి
పేమలు పెళ్ళిళ్ళు	—	సుదర్శన్
డాక్టర్‌బాబు	—	సాగర్
గాంధీపుదిన దేశం	—	విజయలక్ష్మి
సంసారం సాగరం	—	సంగం
7 క్రిమ్స్ 7	—	కమల్
సంసారం సాగరం	—	రాజేశ్వర్
ఎక్కడుంటారు ఎక్కడుంటారా	—	సుధా
ఎక్కడుంటారు ఎక్కడుంటారా	—	పామ్
పేమనగర	—	పద్మా
హీరా పన్నా	—	స్కైలి వ
యాదోంకి బారాత్	—	వి శాంతి
యాదోంకి బారాత్	—	నటరాజ
వలెటారి చిన్నోడు	—	వెంకటేశ
అభిమానవంతులు	—	అప్సర
హీరా పన్నా	—	ప్యారి దేవి
అభిమానవంతులు	—	అమర్
అలాని దీవాని	—	ఫ్రేడ్ హాన్
మైనరుబాబు	—	బాలాజి
ఐ విల్ సర్వైవ్	—	డిమ్లాండ్
ఎక్కడుంటారు ఎక్కడుంటారా	—	గ్నా
అభిమానవంతులు	—	సోలు

సాక్షిగా నిక్సన్‌కు కోర్టు సమన్లు

లాస్‌ఏంజిల్స్, ఫిబ్రవరి 6 (ఎ.ఎ.పి)

డాక్టర్ ఎల్స్‌బర్గ్ కార్యాలయంలో దొంగతనానికి పూనుకొనడన దేశాన్ని అరోపణపై వైట్‌హౌస్ మాజీ అధికారి జాన్ ఎహ్రిచ్‌మన్, మరో ఇద్దరిపై జరుగనున్న విచారణ సందర్భంగా సాక్ష్యమివ్వడానికి రావలసిందిగా ప్రెసిడెంట్ నిక్సన్‌ను అదేశించాలని ఏంజిల్స్ సుపీరియర్ కోర్టు ఇటీవల సమన్లు జారీచేసినది

ఈ నెల 26న జరిగే పాత్రమిక విచారణలోను, ఆ తర్వాత ఏప్రిల్ 15న జరిగే విచారణలోను సాక్ష్యమివ్వడానికి రావలసిందిగా సుపీరియర్ కోర్టు న్యాయమూర్తి గార్డన్ గింగర్ ప్రెసిడెంట్ నిక్సన్‌ను అదేశించారు

ఎరువుల లైసెన్సులు వ్యవసాయపట్టభద్రులకు ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఎరువుల షాపులపై దాడిచేసి డీలరు బ్లాక్‌మార్కెట్ చేసిన సుమారు 182 చిన్నతరహా ఎరువులను స్వాధీనం చేసుకున్నందుకు నిజామాబాద్ జిల్లాకలక్టర్‌ను రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి నిరుద్యోగ వ్యవసాయపట్టభద్రుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ జి. రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో అభినందించారు.

బ్లాక్‌మార్కెట్ చేసిన ఈ డీలర్ల లైసెన్సులను రద్దుచేసి నిరుద్యోగులుగాఉన్న వ్యవసాయపట్టభద్రులకు ఎరువుల సరఫరాకు లైసెన్సులు ఇవ్వాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.

నిరుద్యోగులుగా ఉన్న వ్యవసాయ పట్టభద్రులనే డీలర్లుగా నియమించాలని శ్రీ రెడ్డి ఎరువుల కంపెనీలను అభ్యర్థించారు

ఆదనపు పన్నుల వడ్డనలలో వ్యవసాయం చేస్తున్న వ్యవసాయ పట్టభద్రులకు రసాయనిక ఎరువులు తగినంతగా సరఫరా చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి రికార్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

సింగరేణి కాలరీస్‌లో 1974 జనవరి నెలలో 6 లక్షల 7 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది ఇది ఉత్పత్తిలో కొత్త రికార్డు. 4 లక్షల 65 వేల టన్నుల ఇదివరలో సాధించిన అత్యధిక ఉత్పత్తి.

ఆళ్వార్‌స్వామి సాహిత్యోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

హైదరాబాద్ అభ్యుదయ రచయితల సంఘం సికింద్రాబాద్ గుమాస్తాల సంఘం సిక్కన్ మానవసేవా సమితి, హైదరాబాద్ విద్యార్థి ఫెడరేషన్ హైదరాబాద్ యువజన ఫెడరేషన్ కలిసి ఈనెల 9వ తేదీ శనివారం సాయంత్రం 6.30 గంటలకు సికింద్రాబాద్ రాష్ట్రపతిరోడ్డులోని బూర్జు మహాదేవమాలలో వట్టికోట ఆళ్వారుస్వామి సాహిత్యోత్సవం జరుపుతున్నారు. సభకు బూర్జు రంగారావు అధ్యక్షత వహిస్తారు రాని నారాయణరెడ్డి, కోవాలి నార

నౌకాబలం పెంచుకోవాలని స్వరణ్ సింగ్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఐయిటి దేశాల సేనలను ఐయిట ఉంచడానికి ఇండియా తోసహా యీ ప్రాంత లోని దేశాలు తమ నౌకాబలాలను పెంచుకోవాలని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

'రౌండ్ టేబుల్' కార్యక్రమ వార్షిక సంచికలో ఒక వ్యాసం ద్వారా 1962 సంవత్సరం తరువాత భారతదేశం నౌకాబలాన్ని పెంచుకోవడంలో పురోభివృద్ధి సాధించినదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

శ్రీ స్వరణ్ సింగ్ తమ వ్యాసంలో దిగుమతులలో అమెరికా నౌకా వ్యవస్థ మానవీయ స్వరూపం ఏర్పాటును గూర్చి ప్రత్యేకంగా ప్రస్తావించలేదు కాని, హిందూ మహాసముద్రంలో అమెరికా యుద్ధ నౌకల ఉనికిని గూర్చి మాత్రం ప్రస్తావించారు.

అవసరపు నౌకాదళాలను హిందూ మహాసముద్రంలోకి తీసుకురావడం ఇండియాతో సహా యీ ప్రాంతంలోని దేశాలలో ఆందోళన కలిగిస్తున్నదని, ఐక్యరాజ్యసమితి యీ దేశాలు హర్షించవని అమెరికాకు భారతదేశం స్వయం చేసినట్లు ఆయన చెప్పారు.

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా పరిగణించాలనే భారతదేశపు విజ్ఞప్తిని అసియా సమష్టి భద్రత దృష్టితో పరిశీలించాలని ఆయన అన్నారు. ఈ అంశం అక్రమాస్త్రాల సమితి పరిశీలనలో ఉన్నదని, జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని అమలు చేయడానికి చర్యలు గైకొంటున్నారని ఆయన అన్నారు.

భారత, అమెరికా దేశాల మధ్య సంబంధాలు ఇప్పటికంటే మెరుగైనవని, సమానత్వం పరస్పర గౌరవం ప్రాతిపదికగా యీ సంబంధాలను పటిష్ఠంచేయడానికి కృషి జరుగుతున్నదని మంత్రి చెప్పారు.

భారత ఉపఖండంలో మామూలు పరిస్థితులు ఏర్పడుతున్నకొద్దీ కృషి సంతృప్తికరంగా సాగడంలేదని పాకిస్తాన్ తాజా పరిస్థితులను గుర్తించడం లేదని నిర్మాణాత్మక వైఖరిని అవలంబించడం లేదని ఆయన అన్నారు.

ఇండియా-చైనా దేశాలు కూడా మామూలు సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు.

'పరిగణన లేకుండా లాహోర్ సభలకు వెళ్లడం అసాధ్యం'

బంగ్లాదేశ్ మంత్రి స్పష్టీకరణ

ఢాకా, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

బంగ్లాదేశ్‌కు పాకిస్తాన్ పరిగణన ఇవ్వకుండ గనుక లాహోర్‌లో జరగనున్న ఇస్లామిక్ దేశాల శిఖరాగ్ర సమావేశాలలో తమదేశం పాలొనడం సాధ్యంకాదని, బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్ హుసేన్ నిన్న ఇక్కడ స్పష్టం చేసినట్లు పి.ఎన్.ఎ. వార్తా సంస్థ తెలిపినది.

ఇస్లామిక్ దేశాల మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ. హుసేన్‌అలీతోహాటు ప్రధాని షేక్ ముజిబుర్‌రహ్మాన్‌తో 64 నిమిషాలపాటు జరిపిన సంభాషణల సందర్భంగా బంగ్లాదేశ్ వైఖరిని తెలియజేసినట్లు డాక్టర్ హుసేన్ నిన్న ఇక్కడి పత్రికలవారితో చెప్పారు.

ధారియా ప్రసంగాలపై ప్రధానికి ఫిర్యాదు

పూనా, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

మేయర్ ఏర్పాటు చేసిన కార్యాచరణ సమితికి వ్యతిరేకంగా ప్రత్యక్ష చర్యకు పూనుకోవాలని రిజర్వుగార్డులు కేంద్ర ప్లానింగ్ శాఖ సహాయ మంత్రి "కల్పించే ప్రసంగాలు" చేస్తున్నారని వారిని క్షమించగూడదని ప్రధానిని కోరుతూ, మహారాష్ట్ర అసెంబ్లీలో జన సంఘ నాయకుడు మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి తెలిగ్రాములు పంపారు. ఆ టెలిగ్రాములకన్నట్లు దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌కు, మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్‌కుకూడా పంపారు.

ఆసియా దేశాలతో ఆర్థికవాణిజ్య సహకార సాధనకు భారత్ కృషి

కేంద్ర ఆర్థికమంత్రి వై.బి. చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

ఆసియాదేశాలమధ్య ఆర్థిక వాణిజ్య సహకారాన్ని సాధించడానికి భారతదేశం సర్వదాకృషిచేసుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై.బి. చవాన్ అన్నారు.

ఆసియాదేశాల వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ఐదవ సమ్మేళనం మధ్యాహ్న సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చవాన్ పై విషయం చెప్పారు.

దీర్ఘమైన చిక్కు సమస్యలు అనేకం ఉన్నప్పటికి భారతదేశం పట్టుదలతో, స్థూతనోత్సాహంతో లక్ష్య సాధనకై కృషి సల్పుతుందని ఆయన స్పష్టం చేశారు.

మా నిపుణుల అనుభవాన్ని, సాంకేతిక విజ్ఞానాన్ని వర్ధమాన దేశాలకు పంచియివ్వడానికి మాకెట్టినంకోచములేదు. ఇది మాకు సంతోషదాయకమైన విషయం అని ఆయన అన్నారు.

గుజరాత్‌లో ప్రస్తుత ప్రభుత్వం వైదొలగాలనే వాదనకు ఢేబర్ సమర్థన

రాజ్‌కోట్, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

గుజరాత్‌లోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము అధికారం నుండి తప్పుకోవాలనే సర్వోదయనాయకుడు రవిశంకర్‌మహారాజ్ వాదనను కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు యు.ఎన్. ఢేబర్ బలపరచారు.

89 సంవత్సరాల వయస్సుగల సౌరాష్ట్ర గాంధేయవాది భారాయణదాస్ గాంధి ఏడు రోజుల నిరశనదీక్షను విరమించిన సందర్భంగా ఢేబర్ ప్రసంగిస్తూ పై విధంగా ప్రకటించారు. గుజరాత్‌లో శాంతి యుత అహింసా వాతావరణాన్ని నెలకొల్పడానికి ఆయన ఈదీక్ష బూనారు.

నేతు సమాజంముందున్న సమస్యయావత్తునకి తగిన మార్గదర్శకత్వాన్ని ఇవ్వడమని ప్రస్తుత ఆందోళనకు అల్లరులకు కారణాలను వెదకడంవల్ల ప్రయోజనం లేదని ఢేబర్ అన్నారు.

శ్రీమతి విజయ గాంధీ మోహన్‌భాయ్ మాండవ్య, మరొకరు నేడు నిరశన దీక్ష బూనారు. వారి తర్వాత భగవన్‌లాల్ జోషి, కరమ్‌చంద్ భాయి, శాంతి కారియా మూడురోజుల నిరశన దీక్ష బూనుతారు.

ఆంధ్రఇంటర్ విద్యార్థుల తరగతుల బహిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

జనరల్ మార్క్స్, జనరల్ బయాలజీ పద్యాలన్ని సిర్యంధానికి నిరసనగా విజయవాడలో, రాజమండ్రిలో ఇంటర్మీడియెట్ విద్యార్థులు విన్న తరగతులను బహిష్కరించారు.

మూడేండ్ల శిశువును అపహరించిన బాలిక బెయిలుపై విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 6

శ్రీమతి అంబోలేటి బొరాలి మూడు సంవత్సరాల కూతురును అపహరించుకొని పోయినదని ఆరోపించబడిన పర్వాలుగు సంవత్సరాల బాలికను సికింద్రాబాద్ ఫస్ట్ మెజిస్ట్రేటు శ్రీమతి సరస్వతిదేవి ముందు హాజరుపరచారు. ఆ బాలికను బెయిలుపై విడుదల చేశారు.

కేసు దర్యాప్తులో ఆ బాలిక, శ్రీమతి బొరాలి కూతురును అపహరించాలనే ఉద్దేశం తనకు లేకుండెనని శేషలం సరదాగా తీసుకొని వెళ్లానని తెలిపినది.

దక్షిణ భారత ఉర్దూ అకాడెమి మహాసభ

బెంగుళూర్, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

దక్షిణ భారత ఉర్దూ అకాడెమీ మహాసభలను ఫిబ్రవరి 9న ఇక్కడి కార్మికులకు కార్మిక టూరిజం, సాంస్కృతికాల మంత్రి శ్రీ యస్. ఎం. యూసుఫ్ ప్రారంభిస్తారు. అకాడెమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ అబ్దుల్ సత్తార్ 'దక్కన్' సంపాదకుడు అధ్యక్షత వహిస్తారు. ఈ మహాసభలో పాల్గొనుటకు ఉర్దూ అభివృద్ధికి చెందిన సమస్యలు చర్చకు వస్తాయి.

ఉస్మాన్‌గంజ్ ధరలు

మిసర్స్. శ్రీ కె. జయ ప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

6-2-1974

తెల్ల జొన్నలు	148-00	150-00
దప్పి		
పప్పు "	114-00	119-00
పసుపు	350-00	480-00
కందులు	150-00	155-00
ఎర్ర కందులు		
చిన్నవి	145-00	150-00
పెసలు	150-00	180-00
మినుములు	160-00	170-00
శనగలు	219-00	222-00
ఉలవలు	94-00	95-00
తెల్లమ	140-00	160-00
సజ్జలు	104-00	105-00
తెదలు	102-00	104-00
మొక్కజొన్నలు	110-00	112-00
మిర్చి	300-00	425-00
దంతపండు	350-00	540-00
ఎల్లిగడ్డ	290-00	355-00
ఉల్లిగడ్డ	55-00	68-00
తుమలు	230-00	235-00
నువ్వులు	230-00	430-00
ఆముదాలు	228-00	230-00
పెద్ద కందిపప్పు	215-00	222-00
చిన్న కందిపప్పు	205-00	215-00
మినప పప్పు	225-00	230-00
పెసర పప్పు	240-00	252-00
శనగ పప్పు	250-00	252-00
సిరిశనగ పప్పు	215-00	220-00
ధనియాలు	225-00	250-00
ఇలాతిబాయ	200-00	240-00

దొంగనోట్ల కేసులో మున్సిఫ్ అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

ఇక్కడి ఆరు మైళ్ల దూరంలోఉన్న అప్పికట్లమున్సిఫ్ మన్నె చెంచయ్యను రెండు రూపాయల దొంగనోట్ల చలామణితో సంబంధం ఉన్నదనే నేరంపై పొన్నూరు పోలీసులు అరెస్టు చేశారు. ఆయన పేటకున్న తన ఇంటిని దరఖాస్తును మేజిస్ట్రేట్ తోసివేస్తూ ఈ కేసుకు సంబంధించి మరో ఎనుగురిని కూడా అరెస్టు చేశారు.

ఏడుపాయల జాతరలో పాల్గొనేవారికి సూచన

సదాశివపేట, ఫిబ్రవరి 6

ఈనెల 18న జరిగే ఏడుపాయల జాతరలో పాల్గొనే యాత్రికులు జాతరకు వెళ్ళేముందు తమకు దగ్గరలోఉన్న ఆరోగ్య కేంద్రాలలో కలరా నిరోధక టీకాలు వేయించుకోవాలని టీకాలు వేయించుకున్న సర్టిఫికెట్‌లను జాతర స్థలంవద్ద విధ్యుక్త అధికారులకు చూపించాలని మెదక్ జిల్లా వైద్యాధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఒత్తిడి చేస్తే చమురు సరఫరాల తగ్గింపు

కొనుగోలు చేసుకునే రాష్ట్రాలకు ఇరాన్ రాజు హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 6 (రాయిటర్)

చమురు ఉత్పత్తి దేశాలు పెట్రోలు ధరలను వినియోగించుకొనే దేశాలు ఒత్తిడి తేవడానికి ప్రయత్నిస్తే దానికి పెట్రోలియం సరఫరాలను తగ్గించగలమని ఇరాన్ రాజు హెచ్చరించారు.

జూరిచ్ స్విట్జర్‌ల్యాండ్ లో పనిచేసే లండన్ టెలి టెలిగ్రాఫ్ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇరాన్ రాజు పై విధంగా తెలిపారు.

ప్రెసిడెంట్ నిక్సన్ వాషింగ్టన్‌లో వచ్చేవారం చమురును వినియోగించుకొనే దేశాల సమావేశాన్ని ఏర్పాటు చేసుండటాన్ని దృష్టిలో ఉంచుకొని ఇరాన్ రాజు ఈ హెచ్చరిక చేశారు. చమురును ఉత్పత్తి చేసే దేశాలు చేసే దేశాలు ధరను పెంచడాన్ని ఆయన సమర్థించారు. ఈ దేశాలు చమురు విక్రయంపై వచ్చే మిగులు ఆదాయంతో బ్యాంకును ఏర్పాటుచేసి వర్ధమాన దేశాలకు సహాయపడగలవని ఇరాన్ రాజు తెలిపారు.

వాషింగ్టన్ సమావేశం చమురు ఉత్పత్తి చేసే దేశాలతో తలపడదలచుకున్న సూచనలు ఏమాత్రంకన్పించినా అది పర్యవసానం తప్పదని వారిని తాము హెచ్చరించవలసిరాగలదని ఆయన తెలిపారు.

చమురును వినియోగించుకొనే దేశాలు మాపై ఒత్తిడి తేదలుచేస్తే వానికి తక్కువ నూనె లభించగలదని తాము ప్రకటించినట్లు బాహాటంగా చెప్పకోవచ్చని ఆయన చెప్పారు.

చమురును ఉత్పత్తిచేసే దేశాలకు ఒక తటస్థ తోడ్పును ఏర్పాటు చేయాలని తాము పరిశీలిస్తున్నామని, ఆ తోడు వర్ధమాన దేశాల అవసరాలను పరిశీలించి పారిశ్రామిక దేశాలను ఆ సామగ్రిని ఉత్పత్తి చేయమని కోరగలదని వర్ధమాన దేశాలకు సరఫరా చేయించగలదని టెలి టెలిగ్రాఫ్ విలేకరికి ఇరాన్‌రాజు తెలిపారు.

ఆర్థిక సహాయంతన్నా అవసరమైన సామగ్రిని అందివ్వడం ముఖ్యమని ఆయన అభిప్రాయపడినారు 1947లో ఒక బ్యారెల్ చమురుకు వచ్చిన డబ్బుతో కొనగలిగినంత సామగ్రిని ఇప్పుడు చమురు ధర పెంచినా కొనగలుగలేమని, చమురు ధర పెంచారని పట్టుపట్టి సంపన్నుల దేశాలను నిందించుతుంటే ఎక్కడికాని పనిజరుగదని ఆయన ధర పెంచినప్పుడు ఎవరూగోలచేయలేదని, రేపు బిటన్ ఉత్తరకోస్తా చమురుగనులలో ఉత్పత్తి మొదలయినప్పుడు ఎంత ధర పెట్టినా ఎవరూ పట్టించుకొనరని ఇరాన్ రాజు సూటిగా ప్రశ్నించారు.

కిర్లోస్కర్-ఆసియా స్టార్టరు

(మోటారును సురక్షితముగా నుంచుటకు పగినట్లుగా నిర్మింపబడినది



మీ మోటారునకు అధిక భారము గాని విద్యుత్సరఫరాలో హెచ్చు తగ్గులు గాని కలిగినప్పుడు స్టార్టరు మోటారుకు పోవు విద్యుత్సరఫరాని బంధించుటకు ఆటోమాటిక్ కాపాడుతుంది. ఇందులోనే ప్యాక్షరిలలోను, పేద్యమేమంటే యీ స్టార్టరులు అధికముగా ఉపయోగించబడుతున్నవి.

ముఖ్యాంశములు:

- రిలే స్కేలు బంగారమైన అమర్చినకు వీలైనది.
- వేడిగా తిరిగి నడుపు కాటు సౌకర్యము
- మోటార్ కాంటాక్టులు పెద్ద ఒడుదుడుకులను తట్టుకొని సాధారణ పని చేయును.
- వేసే చేయునప్పుడు శబ్దము లేకుండును.
- కాంటాక్టరు కోరి పెట్టు పని కలుపు సౌకర్యము కలదు.

అంతర వివరణలకై రాయుటకు సంప్రదించండి:

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కార్పొ ఆఫీస్, నం. 1580 తు. 338, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003

శ్రీ ఎ. కె. ఇన్‌స్పెక్టర్, ఇన్‌కెంబ్ ఇన్‌కార్ రిప్రెజెంటేటివ్, 11-5-73, రాక్‌టేప్, నిజామాబాద్-3.

కిర్లోస్కర్—ఆసియా స్టార్టరులు ప్రతి కైపులో కొరకును.

- స్టార్టర్-అటో-సైక్—10 HP వరకు.
- కొలాలు పని చేయు వేగ ఆటోమేటిక్ ఎలక్ట్రిక్ స్టార్-డెల్టా—20 HP వరకు.
- అటో-ఆటోట్రాన్స్ స్టార్-డెల్టా—50 HP వరకు.
- అటో-ఆటోట్రాన్స్ ఫ్లేటర్-లోడర్ స్టార్టరు—60 HP వరకు.
- ఎలక్ట్రో-హైడ్రాలిక్ స్టార్టరు—70 HP మరియు అ పైన.

మేసర్స్: కిర్లోస్కర్ బ్రదర్స్, లిమిటెడ్

288, రాష్ట్రపతి రోడ్ సికింద రాబాద్ - 500003

పశ్చిమ గోదావరిలో 86172 టన్నుల ధాన్యం సేకరణ

ఏలూరు, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

పశ్చిమగోదావరి జిల్లాలో మిల్లర్ల లెవీలో 40 శాతం ధాన్యాన్ని రైతుల లెవీలో 60 శాతం ధాన్యాన్ని సేకరించారు. మిల్లర్ల నుండి 60992 టన్నులధాన్యాన్ని, రైతుల నుండి 25180 టన్నుల ధాన్యాన్ని ఇంత వరకు సేకరించారు.

జనవరి ఒకటవ తేదీ నుండి జిల్లాల మధ్య చెక్ పోస్టులను రద్దు చేయడంవల్ల ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తి కాలేదని లేని పక్షంలో యీపాటికే లక్ష్యం మించి సేకరణ జరిగిఉండేదని అధికార ప్రతినిధి అన్నారు.

ఫిబ్రవరి 11 సాయంత్రంనుండి 13 వరకు 24 గంటల సామూహిక నిరశన దీక్షను కూడా పాటిస్తారు.

అర్హత ఇంకా మూడు రోజులు మాత్రమే!

గొప్ప అవకాశం! అద్భుతమైన రిబేటు!

వివిధ కడ్‌పీసీలపై	40% వరకు
క్వాలిటీ పాదరక్షలపై	80% వరకు
సింథటిక్ చీరలు, షర్టింగులు మరియు సూటింగులపై	20% వరకు
కాటన్ చీరలపై	15% వరకు
కాటన్ షర్టింగులు మరియు సూటింగులపై	10% వరకు
2×3 బ్లాక్ పీసీలు, పెటికోట్లు మరియు బ్లౌజ్‌పీస్‌పై	5% వరకు

త్వరపడండి! వేడే వచ్చేయండి!

janata bazzar

జనతా బజార్

ఒక షాపింగ్ ప్యారడైజ్, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాదు.

అందరికీ ఒకే నరసమైన ధర!

నైపుణ్యమైన టాప్ రిపైరింగ్ మరియు పురుషులకు టైలరింగ్ స్వీకరింపబడును.

ఆమోదిత రిటేల్ డీలర్లు:

జూలూరి వీరేశలింగం టెక్స్‌టోరియం

మొదటి అంతస్తు,

జూలూరి మన్షన్, జనరల్ బజార్ - సికింద్రాబాద్

ఎగ్జామినేషన్ బ్రాంచి
ఉస్మానియా యూనివర్సిటి
హైదరాబాదు-7 (ఆం.ప్ర)
తేది 30-1-1974

నెం: 27/ఎగ్జామ్స్

ప్రకటన

1974 ఏప్రిల్/మే మాసాలలో నిర్వహించబడే బి.ఏ. బి.ఎస్.సి. మరియు బి.కామ్ పార్టు I మరియు పార్టు III పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు పై పరీక్షలలో అడ్మిషన్‌కై పేర్కొన్నట్టి పరీక్ష ఫీజు మరియు నిబంధనల ప్రకారం కోరబడే అవసరమయ్యే సర్టిఫికేటు మైగ్రేషన్, పాస్ సర్టిఫికేట్ మార్కుల మెమొరాండం మరియు బోనఫైడ్ సర్టిఫికేట్ వగైరాలు తో దరఖాస్తులను దిగువ తెల్పిన అఖరు తేదీలోగా అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

ఎ) 4-3-1974 వ తేది...

పరీక్ష ఫీజును చలాను ద్వారా (ఎటి లేట్ ఫీ లేకుండా) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో చెలించుటకు అఖరు తేది

బి) 11-3-1974 వ తేది...

పరీక్ష ఫీజును చలాను ద్వారా (రు 5/-లు లేట్ ఫీతో) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో చెలించుటకు అఖరు తేది

అభ్యర్థులు పరీక్ష ఫీజుతో పాటుగా మార్కుల మెమొరాండం కొరకు రు. 2/-లను చెల్లించాల్సి వుంటుంది.

సంబంధించిన డాక్యుమెంట్లు, పరీక్షఫీజు చలాను, మరియు ఎంటీలు లేకుండా సక్రమంగా పూర్తి చేయబడని దరఖాస్తులు ఏ కారణం చూపబడకుండగనే తిరస్కరింపబడును.

ఎటి పరిస్థితులలోనూ పై తెల్పిన అఖరు తేదీలు తదుపరి పొడిగించబడవు.

పై తెల్పిన పరీక్షలకు దరఖాస్తు ఫారాలను డైరెక్టరు, డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లికేషన్ అండ్ యూనివర్సిటి ప్రెస్, ఉస్మానియా యూనివర్సిటి, హైదరాబాదు-7 (ఆం.ప్ర) నుండి ప్రతి ఫారంకు 60 పైసలు చెల్లించి, స్వంత చిరునామాగల స్టాంపులు అంటించిన కవరును పంపి పొందవచ్చును

అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్

ఎగ్జామినేషన్ బ్రాంచి
ఉస్మానియా యూనివర్సిటి
హైదరాబాదు-7 (ఆం.ప్ర)
తేది 30-1-1974

నెం: 26/ఎగ్జామ్స్

ప్రకటన

1974 ఏప్రిల్/మే మాసాలలో నిర్వహించబడే ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం; బి ఇడి ఎం.ఇడి; పిజికల్ ఎడ్యుకేషన్ ఆర్మన్, రన్యనీలో జూనియర్ మరియు సీనియర్ డిప్లొమాలు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డిప్లొమాలు, జియోగ్రాఫికల్ కార్టోగ్రఫీ మరియు లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్, లైబ్రరీసైన్స్ మరియు ఆర్మలిజంలో బాచిలర్స్ డిగ్రీ, లింగ్విస్టిక్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు పై పరీక్షలకు అడ్మిషన్‌కై పేర్కొన్నట్టి అవసరమయ్యే పరీక్షఫీజు మరియు నిబంధనల ప్రకారం కోరబడే కావలసిన సర్టిఫికేట్లు మైగ్రేషన్, పాస్ సర్టిఫికేట్లు మరియు మార్కుల మెమొరాండం వగైరాలు) తో దరఖాస్తులను దిగువ తెల్పిన అఖరు తేదీలోగా అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

ఎ) 21-2-1974వ తేది

పరీక్ష ఫీజును చలానుద్వారా (లేట్ ఫీ లేకుండా) స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ హైదరాబాదులో చెలించుటకు అఖరు తేది

బి) 28-2-1974వ తేది

పరీక్షఫీజును చలానుద్వారా (రు 5/-లు లేట్ ఫీతో పాటుగా) స్టేట్‌బ్యాంక్‌ఆఫ్‌హైదరాబాదులో చెలించుటకు అఖరు తేది

అభ్యర్థులు పరీక్ష ఫీజుతో పాటుగా మార్కుల మెమొరాండంకొరకు రు 2/-లు చెలించాల్సి వుంటుంది.

సంబంధించిన డాక్యుమెంట్లు, పరీక్షఫీజు చలాను, మరియు ఎంటీలు లేకుండా సక్రమంగా పూర్తి చేయబడని దరఖాస్తులు ఏ కారణం చూపబడకుండగనే తిరస్కరింపబడును.

ఎటి పరిస్థితులలోనూ, పైతెల్పిన అఖరు తేదీకి తదుపరి వచ్చే దరఖాస్తులు లేదా ఫీజు అంగీకరింపబడదు.

ఒక పర్యాయం యూనివర్సిటిచే అలాట్ చేయబడిన తదుపరి సెంటర్‌ను తిరిగి మార్పు చేయుట ఎటి పరిస్థితులలోనూ అంగీకరింపబడదు.

పై తెల్పిన పరీక్షలకు దరఖాస్తు ఫారాలను డైరెక్టర్, డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లికేషన్ అండ్ యూనివర్సిటి ప్రెస్, ఉస్మానియా యూనివర్సిటి, హైదరాబాదు-7 (ఆం.ప్ర) నుండి ప్రతి ఫారంకు 60 పైసలు చెలించి స్వంత చిరునామాగల స్టాంపులు అంటించిన కవరును పంపి పొందవచ్చును.

అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్

ఉచితము!

ఒక అందమైన కేలెండర్ ఫ్రీ ప్రతి రకములు టినోపాల్ డబుల్ పాకెట్లలో పంపిణీ జరుగును



త్వరపడండి—ఈ అవకాశము స్టాకులు ఉన్నంత వరకే!

సర్వోత్తమ తెలుపు కోసం

టినోపాల్®

అడిబోపాల్ ఫీడ్-బ్రిగ్ లిమిటెడ్, స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

Auldi HPMA 3/73 TEL

జీవిత భీమా పాలసీలపై బోనస్ ప్రకటన

కొచ్చిన్, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

కొచ్చిన్ కార్పొరేషన్ పూర్ణ జీవిత బాలపులీసా పాలసీలపై నియ్యక 22శాతం యిలు, ఎండోమెంట్ పాలసీలపై నియ్యక 17 శాతానికి 30 పైసల బోనస్సులోనిస్ ప్రకటించినది.

1972 మార్చి 31వ తేదీ నాటికి జీవిత బీమాలకు ఆ పిసాసుల లక్ష్యాలు చూచిన మీదట ఈ బోనస్ ప్రకటించారు. అది 1971లో ప్రకటించిన బోనస్‌తో సరిసమానంగా ఉన్నది. జీవితబీమా కార్పొరేషన్ కొండకోనారి జోనల్ ఎక్కడుంటుంది.

1973 మార్చి 31 నాడు బాధ్యతల్లకు సంబంధించి ఏర్పాటు మిగులు దేశం 161 కోట్ల 34 లక్షల మేర ఉన్నదిని తేలినది. దానిలో 144 కోట్ల 34 లక్షలను దీనికోసం కేటాయించారు.

పూర్తియౌవనం పొందండి

అత్యంతకాయసిద్ధి పద్ధతి ద్వారా పరిశోధన జరిపి ... లేజులతుల ... తుకు ... ప్రత్యేక గాంధీ ... డా. ధన్వంతరి ... ను సంప్రదించి కోల్పోయిన జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అర్హులు కేసు విషయంలో 12 గంటల సమయం దాటుకు వేళలు: ఉ. 9-00 నుండి రా. 9-30

రాజా డిస్పెన్సరీ

స్టేషన్‌రోడ్ జనరల్ హాస్పిటల్ ఎదుట

హైదరాబాద్-27 ఫోన్: 62519.

(Khan & Sons)

కలెక్టరు కార్యాలయము,
హైదరాబాద్ జిల్లా,
తేదీ: 22-1-1974

నెం. కి.కి/29665/73

వేలము ప్రకటన

క్రింద తుంలుగా సమర్పించబడిన వస్తువులకు తెలియ పరచడమేమనగా హైదరాబాద్ జిల్లా లోని ఈ క్రింద చూపబడిన యినుక దూములు కార్యాలయం నుండి యినుక దీయ పాత్రకు 1974వ సంవత్సరమునకు అనగా 31.12.1974 వరకు ఆంధ్ర ప్రదేశ్ మైనరు మినరల్స్ 1963 చట్ట ప్రకారము జిల్లా కలెక్టరు, హైదరాబాదు జిల్లా కార్యాలయము లో 28-2-1974 తేది ఉదయము 11గం.లకు కలెక్టరుగారి పర్సనల్ అసిస్టెంట్‌గారికి వేలము జేయబడును.

1. ఉస్మాన్‌సాగర్ నుండి సంపుము.

వేలములో పాల్గొనదలచిన వారు పైన తెలుపబడిన ప్రకటనకు సంబంధించిన అన్ని వివరములకు కలెక్టరు కార్యాలయము పనివేళలు వేళయందు తెలుసుకొనగలరు.

ఎస్. డి. బుత్తివాలా
పి. ఏ. టు కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా

DIPR. & T-1278/73-74

కనబడుట లేదు



చెన్న రాములు. వయస్సు 28 సం.లు ఎత్తు 5'-10" దామన బాయ 5-12-73వ తేదీ నుండి కనిపించుటలేదు. వీరి ఆచూకీని దిగువ చిరునామాకు తెల్పినవారికి రు. 2,516/-లు బహుమానం మరియు ఇతర ఖర్చులు ఇవ్వబడును.

బాబూ! నీవు ఇల్లు వదలి వెళ్ళిననాటి నుండి మాకు మిగుల బాధగా నున్నది. నీ తల్లి కృశించి బెంగతో మంచమెక్కినది. నీ భార్య, పిల్లలు మిగుల ఆందోళనతో నున్నారు. కనుక నువ్వు ఎక్కడనున్నను వెంటనే తిరిగి రావలసినది.

చెన్న రాజన్న
మల్లవల్లి గ్రామము
వయా. కిచ్చవల్లి సేవన్ నిజాంపూరు తాలూకా, జిల్లా
ఆంధ్రప్రదేశ్

R-4464

అవినీతి నిర్మూలనలో యువకుల బాధ్యత

షేక్ అబ్దుల్లా ఉద్బోధ

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

అవినీతి, అంతరంగిక విభేదాలతుటి దురాచారాలను రూపుమాపడానికి యువకులు బాధ్యతతో పనిచేయాలని జాతీయ నాయకులు షేక్ అబ్దుల్లా ఇక్కడ పిలుపు నిచ్చారు.

నిన్న పేగాండ్‌లో జరిగిన బహిరంగసభలో సన్నాయితం పనిచేసినా దేశసమైక్యతా పరిరక్షణ అత్యావశ్యకతను గుర్తించి ఉద్బోధించారు. శాంతిసేన కార్యకలాపాలను సమీక్షించగా విమర్శనూ, విధేయతకు కలాంటి చర్యలవల్ల దేశం బలహీనమై పోగలదని శ్రీ అబ్దుల్లా అన్నారు.

మాజీ కార్మికమంత్రి శ్రీ జి. అంజయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాజకీయాలలో కొత్తతరం మార్గాలను కాంగ్రెస్‌వాదులు స్వీకరించినందువల్లనే దేశంలో వివిధరంగాలలో పరిస్థితి ఏర్పడిన దని అబ్దుల్లా అన్నారు. ప్రస్తుత కీలకపరిస్థితులనుండి పదవి శ్రీమతి ఇందిరాగాంధీ దేశాన్ని గట్టెక్కించగలదని కొందరు కాంగ్రెస్‌వాదులు తారి చర్యల ద్వారా ఆ మేరకు మద్దతునిస్తున్నారని శ్రీ అబ్దుల్లా అన్నారు.

తాను వెళ్ళిన మార్చుకువ్వుటవసున్న ఆరోపణలను అయ ఏ ఖండించారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 24 సంవత్సరాలపాటు జైలులో గడిపానని అయితే తన పేరిట సక్రమమైనదని, ఏనాటికైనా దేశ నాయకులు పలువురు దీనిని గుర్తించగలరని ఆశకు పూర్తి విశ్వాసమున్నదని ఆయన అన్నారు. తన వైఖరిని గూర్చి ప్రధానికి వివరించేపుడానికి, తీవ్ర తన వేదాంతప్పని ఆమె నర్చచెప్పగలిగితే అంగీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అబ్దుల్లా అన్నారు.

పడమటుపల్లిలో 8వ తరగతి

దేవరకొండ, ఫిబ్రవరి 6

దేవరకొండ పంచాయతీసమితి పడమటుపల్లిలో 8వ తరగతి ఏర్పాటు గురించి సమితి అధ్యక్షులు శ్రీ పలా పర్వతరెడ్డి అధ్యక్షతన ఇటీవల సమావేశం జరిగినది. పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు. 8వ తరగతి ఏర్పాటుకొంకు చందాలు వసూలుచేయడానికి ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

రాష్ట్రంలో 19 వేల హెక్టార్లలో గోధుమపంట

హైదరాబాద్, ఫిబ్రవరి 6

గత ఏడాది డిసెంబర్ నెలాఖరునాటికి రాష్ట్రంలో 19 వేల హెక్టార్లలో గోధుమ సాగుచేసినట్లు అధికార సమాచారంవల్ల తెలిసింది. అంతకు ముందు సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి రాష్ట్రంలో 16,100 హెక్టార్లలో మాత్రమే గోధుమ సాగుచేసారు.

రాష్ట్రంలో సాగు చేస్తున్న గోధుమలో 63 శాతాన్ని కర్నూలు, హైదరాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో పండిస్తున్నారు.

జనగామ గుమాస్తా సంఘం

జనగామ, జనవరి 6

జనగామ గుమస్తా సంఘ సర్వసభ్య సమావేశం స్థానిక శివాలయంలో శ్రీ కె. వెంకట నర్సయ్య అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ సముద్రాల వెంకట రామయ్య, ఉపాధ్యక్షులు శ్రీ మందాల రామయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కొమ్మా రాములు, సహాయ కార్యదర్శి శ్రీ గొపసెట్టి నింగిరెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీ కందుకూరి కృష్ణమూర్తి కోశాధికారి కాటమైన రామస్వామి ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

పన్నుల విధానంవల్ల ఆదాయాల వ్యత్యాసాలు తగలేదని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

పత్యక్ష పరోక్ష పన్నుల విధింపు ద్వారా ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానం దేశంలో ఆదాయం పంపిణీ వ్యత్యాసాలు తగ్గించడానికి ఏ విధంగానూ దోహదం చేయలేదని జాతీయ పరిశీలన మండలి సమాచార పరిశోధనా విభాగం పేర్కొన్నది.

గత 20 సంవత్సరాలలోను గరిష్ఠ ఆదాయాలు తగ్గినప్పటికి వ్యత్యాసాలు మాత్రం తగ్గలేదని, కొన్ని సందర్భాలలో ఇవి పెరిగాయని అధ్యయన పత్రికలో పేర్కొన్నారు.

పురోహితులకు స్కాలర్‌షిప్‌లకై సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 6

జంటనగరాల బ్రాహ్మణ మహాసభ సమావేశం ఇటీవల ఇస్లామియా బజార్‌లో శ్రీ వల్లూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అనేకమంది బ్రాహ్మణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పురోహితులకు జీవనాధారంలేకపోయినందున అనేకమంది వేద పండితులు సమావేశంలో అభిప్రాయం వెలిబుచ్చారు. అందువలనే పురోహితుల పిలలు జీవనాధారం కోసం అదనపు విద్య అధ్యయనం చేస్తున్నారని వారు చెప్పారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు సమకూర్చినట్లయితే తప్పక పురోహిత్యం చేసే వారు ప్రతికడం కష్టం కాగలదని వారు ఆందోళన వెలిబుచ్చారు.

పురోహితులు తమ తీరిక సమయాలలో ఉద్యోగాలు చేసే వారికి "నిత్య కర్మానుష్ఠానం" తోడిందాలని శ్రీ వల్లూరు వెంకటేశ్వరు కోరారు. ఇందుకు మహాసభ ఆర్థిక సహాయం అందజేసుందని ఆయన అన్నారు. మహాసభ అధ్యర్థాన మార్చి 10 వ తేదీన సామూహిక ఉపనయనాలు జరుగుతాయని కూడా ఆయన సమావేశంలో చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను యూనివర్సిటీ రోడ్డులో శంకర్‌మఠ్‌వద్ద (నల్లకుంట) గల 2-1-564/4 ఇంటిలో ఉన్న మహాసభ కార్యాలయం నుండి తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు. (ఫోను నెం 59197) ఇందుకోసం శ్రీ వెంకటేశ్వరు వెయ్యిరూపాయల విరాళం ఇచ్చారు.

మహాసభ అధ్యర్థాన నగరంలోని వివిధ ప్రాంతాలలో పురోహిత మండలులు నెలకొల్పాలని సమావేశంలో నిర్ణయించారు. శ్రీ కృష్ణ కర్మ కార్యదర్శిగా ఇస్లామియా బజార్‌లో పురోహిత మండలి ఏర్పాటు చేసారు.

పౌరహక్కుల సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

జిల్లా పౌర హక్కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీశ్రీ అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగినది. రాష్ట్ర సంఘానికి ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు జి. కోదేశ్వరరావు, యస్. చెన్నయ్య, డి. కృష్ణమూర్తి, పి. రామవరంగారావు, టి. అన్నారెడ్డి, సి. యస్. శర్మ, ఎం. పోతరాజు, ఆర్. విశ్వనాథశాస్త్రి ఎన్నికైనారు.

ప్రధాన కార్యదర్శిగా శ్రీ పత్తిపాటి వెంకటేశ్వరు, కార్యదర్శులుగా శ్రీయుతులు కె. సత్యనారాయణ, యస్. వెంకటరెడ్డి, టి. లింగారెడ్డి, బి. జంకం, కోశాధికారిగా నాసిరెడ్డి రంగయ్య ఎన్నికైనారు.

జిల్లాశాఖల అధ్యక్ష కార్యదర్శులందరూ కార్యవర్గ సభ్యులుగా ఉంటారు.

పౌరహక్కులను ప్రభుత్వం అరికట్టకుండా ప్రజాభిప్రాయాన్నికూడా తీసుకుని రాజకీయ నిర్ణయించారు.

నక్సలైట్ నాయకులు కిషన్ గౌడ్, భూమయ్య మరణదండనను రద్దుచేయాలని కోరారు. పోరాటాలు జరిగినట్లు చెప్పి విప్లవవాదులను పోలీసులు హత్యచేస్తున్నారని, అవి నిజంగా జరిగిన మంజులా కాదా అనే విషయంపై నిర్ణయం జరిపించాలని కోరారు. హరిజనులు గిరిజనులపైన గుజరాత్‌లో పోలీసులు జులుంను జరుపుతుండేవారు.

రాష్ట్రంలో అంతరించిన ప్రాంతాలలో పర్యటించి నివేదిక సమర్పించడానికి శ్రీ, బుదిలవి, డాక్టర్ రామనాథన్, లక్ష్మారెడ్డి పి. వెంకటేశ్వరితో ఒక ఉప సంఘాన్ని వేశారు.

కేరళ జర్నలిస్టుల యూనియన్ పత్రిక

కోజికోడ్, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

దేశంలో పేట్ న్యూస్ పిలుపు కొరతకు ఎప్పుడు బాధ్యతను ప్రతిపక్ష బాధ్యత కార్పొరేషన్ వహించవలసి ఉంటుందని ప్రముఖ మళయాళీ పత్రిక సంపాదకుడు శ్రీ వి.ఎం. నాయర్ ఆరోపించారు. "పత్రికా పరిరక్షణ" అనే పేరుతో కేరళ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌వారు సమర్పిస్తున్న పత్రిక సదస్సు సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఆ విధంగా అన్నారు.

సుప్రీం కోర్టులో కానూ సన్యాల్ రిట్ కొట్టివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ.)

విశాఖ పట్టణంలోని సెంట్రల్ జైలులో తనను నిర్బంధించడాన్ని సవాలు చేసూ ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ కానూ సన్యాల్ దాఖలు చేసుకున్న రిట్‌పిటిషనును సుప్రీంకోర్టు నిన్న కొట్టివేసినది.

డార్జిలింగ్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టువారు ఇచ్చిన వారంటీ చేసిన సంజాయిషీ ఉత్తర్వును అమలుపరచవలసిన అవసరంలేదని సుప్రీం కోర్టు పేర్కొన్నది తనను నిర్బంధం నుండి విడుదల చేయడానికై ఆదేశం జారీచేయాలని కోరుతున్న శ్రీ సన్యాల్ దరఖాస్తును కూడా సుప్రీం కోర్టు తిరస్కరించినది.

పది సంవత్సరాల క్రితం, పశ్చిమ బంగాలలోని డార్జిలింగ్ జిల్లా, సిలిగురి సబ్‌డివిజన్‌లోగల నక్సల్‌బరి, సిరూబారి, పాన్సిదెవ పోలీస్ స్టేషను పరిధిలోని ప్రాంతంలో జరిగిన నక్సలైట్ ఉద్యమానికి నాయకత్వంవహించినందుకు శ్రీ సన్యాల్‌పై కేసు పెట్టారు. "హింసాత్మక, సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో ఆయన పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ పోలీసులకు చిక్కకుండా ఆయన అజ్ఞాతంలోకి వెళ్ళారు. దీనికి 1970 ఆగస్టు 18వ తేదీన అరెస్టు అయ్యారు. విశాఖలోని పెక్కు క్రిమినల్ కేసులతో సంబంధం ఉన్నందువల్ల విశాఖ ప్రత్యేక మేజిస్ట్రేట్ వారంటు మేరకు 1972 మే నెల నుండి ఆయనను విశాఖపట్టణం సెంట్రల్‌జైలులో డిటెన్షన్‌లో ఉంచారు."

వ్యాయస్థానం ఆదేశాల మేరకు డార్జిలింగ్ జిల్లా జైలు అధికారులు శ్రీ సన్యాల్‌ను విశాఖపట్టణం స్పెషల్ జైలు ముందు హాజరు పరచడం "న్యాయి విరుద్ధమే"మని కాదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు శ్రీయుతులు పి.ఎన్. భగవతి, పి.కే. గోస్వామి తమ తీర్పులో పేర్కొన్నారు. ఇక విశాఖపట్టణం స్పెషల్ జైలు ఆదేశం మేరకు శ్రీ సన్యాల్‌పై విచారణ కొనసాగించడం సక్రమమేనని తీర్పులో పేర్కొన్నారు.

కొంగనపల్లి సర్పంచ్ కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

పెద్దపల్లి, ఫిబ్రవరి 6

ఆనంతపురం జిల్లా కొంగనపల్లి గ్రామములో గత ఆదివారంనాడు గ్రామసర్పంచ ఒక వ్యక్తిని కాల్చి చంపినట్లు అధికారవర్గాలవల్ల తెలిసింది.

కొందరు వ్యక్తులు సర్పంచ్ ఇంటి దగ్గరలో బాణాలతో సినిమా ఉత్సవం ఇచ్చుకుంటున్నారని. బాణాసంచా మోగించడం నిలుపు చేయాలని సర్పంచ్ వారిని కోరారని, కాని వారు అలాగే ఉత్సవాన్ని కొనసాగించారని అధికార సమాచారంలో తెలిపారు.

బాణాలను ఆపకుండా వారు ఉత్సవం కొనసాగించడంతో సర్పంచ్ తన సెక్యులరీ రివాల్వర్ తీసుకుని తోయి కృష్ణమూర్తి అనే వ్యక్తిని కాల్చి చంపినట్లు అందులో తెలిపారు. ఉత్సవంజరుగుతున్నవారిని చెదరగొట్టేందుకు సర్పంచ్ ఐదుసార్లు కొందరు నాటుబాంబులు విసిరారని కూడా ఆ సమాచారంలో తెలిపారు.

దేవగామ గ్రామంలో తిరుకల్యాణ రథోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 6

అర్మూరజిల్లాలోని దేవగామ గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి సన్నిధిన తిరుకల్యాణ రథోత్సవం ఈ నెల 7 నుండి 12 వరకు జరుగుతుంది. 7వ తేదీన మృత్సంగ్రహణ అంకురార్పణ దేవతాహ్వానము; 8న ధ్వజారోహణ. అగ్ని ప్రతిష్ఠ, 9న శ్రీ స్వామివారి తిరుకల్యాణోత్సవం, 10న సదస్యము. 11న శ్రీ స్వామి వారి రథోత్సవము. 12న పూర్ణాహుతి, చక్ర తీర్థ పూర్ణాభిషేక ఉత్సవాలు జరుగుతాయి.

అగ్ని ప్రతిష్ఠాది పుణ్యయాగ పర్వాలు ప్రతి దినం ఉదయం సాయంకాలం హవనము సప్తాహరాది ఏకాంత సేవతో ఉత్సవ పరిసమాప్తి జరుగుతుంది. ఉత్సవములకు వచ్చి తీర్థప్రసాదములను స్వీకరించి శ్రీ వారి కటాక్షమునకు పాత్రులు కావాలని దేవస్థాన నిర్వాహకుడు శ్రీ జి. గంగారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

జనుము కార్మికులు సమ్మెమాని పనిలో చేరుతున్న సూచన

కలకత్తా, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

రెండున్నర లక్షలమంది జనుము కార్మికులు పనిలో చేరనున్నారని పశ్చిమబెంగాల్ కార్మికశాఖమంత్రి డాక్టర్ గోపాల్‌దాస్ నాగ్ నిన్న చెప్పారు. నిన్న మరికొన్ని జనుమిల్లులలో పని ప్రారంభమైనట్లు ఆయన చెప్పారు

బొగ్గుకొరతవల్ల రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీలో పని స్తంభించే స్థితి

రూర్కేలా, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

తూర్పు రైల్వేలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడినందున రూర్కేలా ఉక్కు కర్మాగారంలో తీవ్రమైన బొగ్గు కొరత ఏర్పడిందని కర్మాగార జనరల్ మేనేజర్ శ్రీ పి. యల్ అగర్వాలా చెప్పారు.

ఈ బొగ్గు కొరత వల్ల కర్మాగారంలోని కోక్ ఓవెన్లలో పని నిలిచిపోయే ప్రమాదం ఏర్పడినదని శ్రీ అగర్వాలా పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చెప్పారు. ఇప్పుడున్న బొగ్గు మరో 24 గంటలకు సరిపోతుందని అన్నారు.

రామన్నపేటలో ఉపాధ్యాయ సంఘ భవనం

నల్లగొండ, ఫిబ్రవరి 6

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకా పట్టణంలో రాష్ట్రోపాధ్యాయ సంఘ భవనానికి శ్రీ ఎ. శ్యామ్ సుందర్‌రావు పాయం శంకుస్థాపనం చేశారు. విధానపరిషత్ సభ్యుడు శ్రీ పి. రాఘవచార్యులు సువర్ణ గ్రంథము అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణములో సభ జరిగినది. సభకు సమితి అధ్యక్షుడు శ్రీ గుమ్మి అనంతరెడ్డి అధ్యక్షత వహించారు. కె. విఠలాచారి అతిథులకు స్వాగతం చెప్పారు రాష్ట్రోపాధ్యాయ సంఘ కార్యదర్శి కె. జలజాలాం నివేదికను సమర్పించారు.

ఆర్యసమాజ్ సభా పేటుబాఖు

సనిపేట, ఫిబ్రవరి 6

సనిపేట ఆర్యసమాజ్ ఎన్నికలు ఇటీవల శ్రీ దేశబంధుశాస్త్రి అధ్యక్షతన జరిగాయి. ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌రావు ఆర్య వైద్యశాస్త్రి ఉపాధ్యక్షులు శ్రీ రాజిరెడ్డి ఆర్య శ్రీ రాజయ్యపాణి మంత్రి శ్రీ రాంనారాయణ ఉపమంత్రి శ్రీ ఎర్రరాంకిషన్ శ్రీ అంజయ్యసేట్ కోశాధికారి శ్రీ దోండి పటేల్‌రావు పుస్తకాధ్యక్షుడు శ్రీ వెంకటరమణ.

సభ్యులు శ్రీయుతులు దోండేనారాయణ, ర్యాగలపంచయ్య కె. పీరయ్య వెంకటేశం లక్ష్మణ్‌రావుమారు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor and Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editors Gem Sastri

ఆకాశవాణి

శుక్రవారం
8-2-1974

హైదరాబాద్-ఎ

వర్తమానము 1

ఉ॥ 6.00 వందే మాతరం 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 సూక్తిసుధ 6.45 వార్తలు 7.00 వార్తా సంగ్రహం 7-15 వరకు సంగీతం 7.40 పొలం గట్టుపై 7-45 చిత్రసీమ 8.00 నడుస్తున్న చరిత్ర 8.10 విరామ సంగీతం: 8-15 చిత్రగీతావళి 8.30 లలిత సంగీతం 8.45 మధుర స్మృతులు 9.15 సంగీత రూపకం నుండి పాటలు 9.45 రాగం, తానం, పల్లవి 10-30 వర్తమాన సమాప్తి.

వర్తమానము 2

మ॥ 11.45 ఉచ్చతర ప్రౌఢ విద్యార్థుల పాఠశాలకు 12-05 కామాక్షి సుప్రభాతం 12.20 హిందీ పాఠం 12-40 కార్మికుల కార్యక్రమం 1.10 కరీంనగర్ సుధ 1.30 తరువాతి మంజరి 1.59 వాతావరణ సూచన. 2.10 ఉన్నతపాఠశాలకు 2.30 ప్రసార సమాప్తి.

వర్తమానము 3

సా॥ 5.30 పిలిచి నుబ్బారావు: పేజీలు 5.55 నుడి సంస్కారం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రాంతీయ వార్తలు 6.25 స్థానిక ప్రకటనలు 6.30 మందారమాల 6.55 సేద్య సమాచారం 7.00 మాట మంతి 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.40 పొలం కబుర్లు 7-45 చిత్రసీమ 8.00 నడుస్తున్న చరిత్ర 8.10 విరామ సంగీతం: 8-15 చిత్రగీతావళి 8.30 లలిత సంగీతం 8.45 మధుర స్మృతులు 9.15 సంగీత రూపకం నుండి పాటలు 9.45 రాగం, తానం, పల్లవి 10-30 వర్తమాన సమాప్తి.

హైదరాబాద్-బి

వర్తమానము 1

ఉ॥ 6.30 సందేహాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.40 ఈశ్వరాలాప భజనా యువవాణి: 7.02 కార్యక్రమాలు 7.05 కర్ణాటక సంగీతం 7.20 నవ్వుల పువ్వులు 7-30 పల్లెగానే 7-50 రేడియో కళాశాల 8-10 కర్ణాటక సంగీతం 8.25 చిత్రసీమ 9-00 ఎమ్. ఎస్. ఫీచర్ 9-30 ప్రసార సమాప్తి.

వర్తమానము 2

మ॥ 1.45 వాద్య సంగీత 2.00 ఎమ్. ఎస్. ఫీచర్ 2.30 పిల్లగానే 2.30 వుద్యోగ: 3.02 ప్రసార సమాప్తి.

వర్తమానము 3

సా॥ యువవాణి 5.30 సుగం సంగీత్ 5.45 ఉర్దూ కార్యక్రమము 6-10 పాశ్చాత్య సంగీతం 6-40 చైతన్యస్రవంతి 7-02 కార్యక్రమాలు 7.05 లలిత సంగీతం 7.20 చిత్రసీమ 8.02 కార్యక్రమవిశేషాలు 8.05 మరాఠీ కార్యక్రమం 8.25 సుగం సంగీత్ 9-00 ఎమ్. ఎస్. ఫీచర్ 9.30 నైరంగ్ ఉర్దూలో కార్యక్రమము 10.30 వర్తమాన సమాప్తి.

షట్పూత్రపథకం అమలులో సహకారం

జనగామతాలూకా వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ కమిటీహామీ

జనగామ, ఫిబ్రవరి 6

జనగామతాలూకా వెనుకబడిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఇటీవల శ్రీ కొండా జగన్నాథం అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి, తాలూకాలు మూలలనుండి దాదాపు రెండువందలమంది కార్యకర్తలు హాజరైనారు. ఎం.ఎల్.ఎ. శ్రీ కాసానినారాయణ శ్రీ యుతులు సోమనర్సింహారెడ్డి మందసాయిలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు శుభాకాంక్షలు తెలుపుతు ఆరుగురు తాలూకాలకు వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ కమిటీ సమాచారం పూర్తిగా ఉండగలదని సమావేశంలో హామీ ఇచ్చారు.

ఈ నెలలో ముఖ్యమంత్రిని మనంగా సన్మానించుటకు ఈ సందర్భములో దక్షిణభారత వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీని కూడా సన్మానించుటకు తీర్మానించారు.

పత్రికా సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఈ నెల 10 నుండి 17 వరకు పాట్నాలో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతుంది ఇందులో అత్యుత్తమమైన దేశవాళీ పశువుల పశువులు, కోళ్ళ మేకలు, పందులు గుర్రాలు, గొర్రెలు ప్రదర్శింపబడుతాయి. ప్రదర్శనలో పాల్గొన్న జంతువులలో మేలి నమూనాకి బహుమతులు ఇస్తారు.

వ్యవసాయం, పాడి పరిశ్రమ రంగాలలోని కొన్ని గొప్ప విషయాలను, పోకడలను తెలిపే ప్రదర్శనకూడా ఏర్పాటవుతుంది. ఈ ప్రదర్శనలో సస్యరక్షణ మందులు వ్యవసాయ పనిముట్లు, ఆహారాలు మొదలయిన వాటిని తయారుచేసే పెద్ద సంస్థలు పాల్గొంటాయి. వినోద కార్యక్రమాలు, సినిమాలు వుంటాయి.

రేపాలలో 8 నుండి నాటకోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6

నల్లగొండజిల్లా హుజూర్‌నగర్‌తాలూకా రేపాల గ్రామానికి నాల్గుమండలి ఈ నెల 8,9,10, 11 తేదీలలో సప్తమనాటకోత్సవాలను నిర్వహించుతున్నది పతరోజూరాత్రి 8గంటలనుండి నాటక, నాటిక ఏకపాత్రాభినయాలు ప్రదర్శింపబడుతాయి

ఈకార్యక్రమాలకు సూర్యాపేట యంగ్ సార్స్ సిండికేట్ యువజనాభివృద్ధి కల్చరల్ అసోసియేషన్ కందగట్ల సంధ్యాజ్యోతి కళామండలి నిడిపూండి శ్రీ కోదండరామ నాట్యకళా మండలి తొండతిమ్మలగిరి ఎంప్లాయీస్ క్లబ్ గోరింటపెంకటేశ్వర నాట్య లలిత కళామండలి కోదాడుబాపూజీ నవీన నాట్యకళా నిలయం ఏపిలిశెంగవరం వేంకటేశ్వరనాట్యమండలి నారాయణపురం యూత్ అర్టిస్టిక్స్, విజయ రామతాపురం బాలల కళామండలి, గ్రామ యువజన నాట్యమండలి, కొందరువ్యక్తులు నిర్వహిస్తున్నారు.

మార్చి రెండవ వారంలో శ్రీలక్ష్మీ నృసింహస్వామి కల్యాణోత్సవాల సందర్భంగా వైజ్ఞానిక మహాసభలు ప్రదర్శనలు ఉంటాయి.

10వ తేదీ నుండి పాట్నాలో అఖిల భారత పశు ప్రదర్శన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

అఖిలభారత పశువుల, కోళ్ళ ప్రదర్శన

ఆనందము లేనిదే జీవితము లేదు

డా॥ రాయ్
సుప్రసిద్ధ సంతాన నిపుణులు

జీవితానందము అనుభవించుటకు 24 సంవత్సరాల అనుభవంగల డా॥ రాయ్ సెక్స్ స్పెషలిస్టును సంప్రదించండి. నరముల బలహీనత అమెరికన్ మిషన్‌ల ద్వారా బాగుచేయబడును

రాయ్ మెడికల్ హాల్
సికింద్రాబాద్ ఫోన్: 72184
(ఆదివారం అస్సలు పనిచేయును)

జెన్సన్ & నికల్సన్ వారి
బ్రోలాక్
భారత దేశపు ప్రప్రథమ
పాలీయూరెథేన్ ఎనామిల్



★ చాలా దృఢమైనది
★ చాలా తొందరగా ఆరేది
★ చాలా మన్నికైనది.

రొటియలేక్ ఎమల్షన్ సృష్టికర్తలిచ్చెడి ఒక సువర్ణోత్సవ కానుక.

OBM 2927/C/74

మూడు నెలలు దాటిన పాపలకు అమూల్ నుంచి ఒక ప్రముఖ నూతన ఆహారం

బాలఅమూల్

అధిక ప్రొటీన్ గల తేలికగా జీర్ణమయ్యే ప్రథమ ఘన శిశు ఆహారం



మెదడు మరియు శరీరముల సంపూర్ణమైన పెరుగుదల కోసం

3 నెలల నుండి, మీ పాప నాలుగోదాకు ఘన ఆహారాలు కూడా తీసుకుంటూ ఉంటుంది. అన్నము మరియు ఆరటి పండు వగైరా మామూలు ఆహారాలలో పిండి ఎక్కువగా ఉంటుంది. వాటిలో పలి తగినంత ప్రొటీన్ వాటిలో ఉండదు. మొదటి రెండు సంవత్సరాలలో తగినంత ప్రొటీన్ వలన సక్రమమైన మెదడు మరియు శరీరపు పెరుగుదల నిశ్చయంగా జరుగుతుంది. బాలఅమూల్ పాలు మరియు వెజిటబుల్ ప్రొటీన్లుగల పిండిపప్పు మరియు ఖనిజములు బాగాగల సంతులిత ఆహారం—మీ పాప మెదడు మరియు శరీర సంపూర్ణ పెరుగుదల నిశ్చయంగా కలుగజేయుటకు.

బాలఅమూల్ సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుంచి నిపుణుల సహాయంతో అమూల్ వారిచే సంవత్సరాల తరబడి పరిశోధన ఫలితంగా ఉత్పత్తి చేయబడింది. మైసూరు పట్